ఈనాడు తూర్పుగోదావరి

బుధవారం 16 ఆగస్టు 2017 .. 16 పేజీలు

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

స్వాతంత్ర్య వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కళా వెంకట్రావు





కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కళా వెంకట్రావు తెలిపారు. జిల్లా సమగ్రాభివృద్ధికి అంతా కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాకినాడ గ్రామీణ మండలంలోని మూడో ఏపీఎస్పీ పటాలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన (మిగతా 7లో)

జాతీయ జెండాను ఎగురవేస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కళా వెంకట్రావు, చిత్రంలో కలెక్టర్ కార్తికేయ మిశ్రా, జిల్లా ఎస్పీ విశాల్ గున్ని తదితరులు (అంతర చిత్రం) మాట్లాడుతున్న కళా వెంకట్రావ్

ప్రాణాంతక నిర్లక్ష్యం

సుధీర్‌వర్మ పరిస్థితి విషమం -3లో

సువర్ణ ప్రగతి.. త్రివర్ణ తిరుపతి -మధ్యపేజీల్లో

జలసిరితో ప్రగతి పరుగు

ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ప్రారంభం

ఈనాడు, రాజమహేంద్రవరం, కాకినాడ – న్యూస్‌టుడే సీతానగరం

'జలమే ఒక 'సిరి'.. ప్రగతికి చిహ్నం.. జలంతోనే సుస్థిరత వస్తుంది.. ఉపాధి అవకాశాలు, సంపద సృష్టి, నాగరికత అలవడుతుంది. జల సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. పంపుహౌస్ వద్ద తొలుత శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఎం అనంతరం రెండు మోటార్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గోదావరిలో పూలు, పసుపు, కుంకుమలు చల్లి చంద్రబాబు పూజలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మెట్ట ప్రాంత రైతాంగానికి పూర్తి స్థాయిలో నీరందక నాలుగు దశాబ్దాలుగా ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ పథకం మెట్ట రైతులకు సంజీవని అన్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నిర్మాణాన్ని (మిగతా 7లో)



పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం మోటార్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ప్రారంభం అనంతరం గోదావరికి పూజలు చేసి నమస్కరిస్తున్న చంద్రబాబు

వైకాపాలో వర్గ పోరు

వాగ్వాదాలతో కొందరు అభ్యర్థులు, నేతల హడావుడి

తెదేపాలో దారికొస్తున్న రెబల్స్

నామినేషన్ల ఉపసంహరణ గడువు నేటితో సమాప్తం

ఈనాడు, కాకినాడ

కాకినాడ నగరపాలక ఎన్నికల్లో వైకాపాలో వర్గ పోరు తార స్థాయికి చేరింది. వైకాపాలో చోటుచేసుకున్న అసంతృప్తులు మంగళవారం రాత్రి బహిర్గతమయ్యాయి. పార్టీ అభ్యర్థుల ఖరారు కోసం కాకినాడలో ఆ పార్టీ నేతలు సమావేశమైన హోటల్ వద్ద కొందరు అభ్యర్థులు, నేతలు వాగ్వాదాలతో హడావుడి (మిగతా 7లో)

CLASSIFIEDS

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

డిస్ట్రిబ్యూటర్స్ కావలెను

పారస్ గోల్డ్ గోధుమ పిండి (MP) అక్షయ బ్రాండ్ వరినూక, చోడిపిండి, జవ్వ గోధుమ రవ్వ, సన్‌రైజ్ సేమ్యా, శ్రీ లైఫ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ఏరియా వైజ్ డిస్ట్రిబ్యూషన్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్స్ కావలెను.

91775 57460

BUSINESS OFFER

పుట్టగొడుగులు పెంపకం ద్వారా మీ ఇంటి వద్దనే అధిక ఆదాయం సంపాదించండి. ఒక్కరోజు శిక్షణ మీ ఇంటి వద్దకు వచ్చి మేమే కొంటాము. ప్రభు మష్రూమ్ ప్రోడక్ట్స్ ✆ 93923 71493.

శ్రీ గాయిత్రి కుటీర పరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హేండ్‌మేడ్ హైడ్రాలిక్ మెషిన్ అగ్రిమెంట్‌పై కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణ థియేటర్ వద్ద, రాజమండ్రి. 98498 22423. (నో ఛార్జెస్).

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైన సరుకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788.

ధర్మకోల్ & పేపర్ ప్లేట్స్, టీ కప్స్ అగరబత్తి తయారుచేసే మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నెం 20 వేలు పైగా ఆ, బై బ్యాక్ అగ్రిమెంట్. స్కై ఇంజినీరింగ్ కం, వైజాగ్. ✆ 77940 62711.

పేపర్‌ప్లేట్స్ బిజినెస్ ద్వారా నెలకు మంచి ఆదాయాన్ని సంపాదించుకోండి. మీ పూర్తి అడ్రస్ మాకు SMS చేయండి ఓంశక్తి ఎంటర్ ప్రైజెస్. @ 9711069665, 9643727150.

EDUCATION

WANT to become owner of a School? Sanskriti Global Preschool is offering Franchisee. Investment 3 to 6 Lacs ★, Good Returns. Contact: 99893 36129/ 84660 49123.

CERTIFICATION FOR Private Jobs Exams in Nov/Dec, 10th, Inter, ITI, Degree, PG, Polytechnic, B.Tech, M.Tech, Paramedical, Agriculture, Textile Cources. Cont: Abdul Gafhoor, Rjy. Cell: 80999 09697.

COACHING CENTRES

Inter/Degree One Sitting Direct 10th B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & P.G. 81848 04474, 95738 86603.

HEALTH CARE

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీనివాస ఓల్డేజ్ హోం & హోం కేర్ సర్వీస్: వృద్ధులు, బెడ్ పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96401 76677, 95537 86677.

REAL ESTATE

HOUSE FOR SALE

రాజమండ్రి, దివాన్‌చెరువు, విజ్ఞాన్ కాటన్ స్కూల్ ప్రక్కన 150 చ॥గజాలలో 2 బెడ్‌రూమ్ ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకం. Cell: 96528 69666, 98851 69666.

రాజమండ్రి, లాలాచెరువు హౌసింగ్‌బోర్డు కాలనీ M.I.G.H-128లో 266 చ॥గజాలలో రీమోడల్ 3 BHK బిల్డింగ్ అన్ని వసతులతో అమ్మకం. ✆ 96528 69666, 98851 69666.

RJY, AP‌హౌసింగ్ బోర్డ్ కాలనీలో LIG ఫేజ్ II-188, 133.87 చ॥గజాలలో W/F కాంపౌండ్ వాల్‌తో ఉన్న ఇల్లు అమ్మబడును. ✆ 99630 90972, 70132 04470.

PLOT FOR SALE

ఫ్లాట్... ఫ్లాట్... Rjy GUDA (గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) పరిధిలో కాబోయే Smart City 6 Lines హైవే (NH-16)కి GIET/GSL మెడికల్ కాలేజ్/ నన్నయ యూనివర్సిటీకి అతి దగ్గరలో తక్కువ రేట్లకే Open Plots ★ 90% బ్యాంక్ లోన్, 40 వేలకే అగ్రిమెంట్ సదుపాయంతో కలవు. (వెంచర్ క్లోజింగ్ ఆఫర్). ★ మొదటి 10 మంది కష్టమర్లకు 4 గ్రా॥ గోల్డ్ కాయిన్ ఉచితం. ✆ 93901 15555, 73829 28298.

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 99493 73454.

రాజధాని అమరావతికి అతిచేరువలో నిడమర్రులోని VL హౌసింగ్ వారి CRDA LP No. 24/2017/Gntలో 177 చ॥గ॥ ప్లాట్లు స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కలవు. లోన్ సౌకర్యం కలదు. ✆ 83329 22223.

RJY పరిధిలో "దివాన్‌చెరువు", రాజానగరంలో గల మా DTCP ప్లాట్లు 40 మరియు 33 అడుగుల తారు రోడ్డు, 100% లోన్ సౌకర్యం, Spot రిజిస్ట్రేషన్‌కు కలవు. సెల్: 98668 61196.

మోరంపూడి, దివాన్‌చెరువు, రాజానగరం నందు ఇంటి స్థలములు 165, 200, 220, 240, 267 గ॥ బ్యాంకు లోన్ సదుపాయంతో సువర్ణభూమి లే-అవుట్ నందు అమ్మకానికి కలవు. ✆ 90005 72238, 89777 76060.

కాకినాడ, పనసపాడు గ్రామంలో, APSP, ADB రోడ్డు దగ్గరలో 1728 గజాలు 36 సెంట్లు E/F, N/F స్థలం అమ్మకానికి కలదు. ✆ 83330 22682, 94929 48627.

LEASE/RENT

RJY, దివాన్‌చెరువు కొత్త హైవేకి చేర్చి దాబాలకు గాని, గోడౌన్లకు గాని అనుకూలంగా ఉన్న షెడ్స్ వాటర్, కరెంట్ సౌకర్యాలతో లీజుకు కలవు. Cell: 99496 65045.

REPAIRS

LED, LCDలు A/cలు ఫ్రిజ్‌లు, మైక్రోఓవెన్స్ అన్ని కంపెనీల సీనియర్ టెక్నీషియన్‌తో మీఇంటి వద్దనే రిపేరు Specialist: LED, LCDలు గ్యారంటీగా చేయబడును. బాలాజీ ఎలక్ట్రానిక్స్ ✆ 74163 46036.

TO-LET

COMMERCIAL

రాజమండ్రి, A.V.A.రోడ్, పెట్రోల్ బంక్ ప్రక్కన కమర్షియల్ బిల్డింగ్ 1st ఫ్లోర్, 2nd ఫ్లోర్, 1630 Sft, W/F, ఆఫీసులకు, బ్యాంకులకు అన్ని సౌకర్యాలతో అద్దెకు కలదు. ✆ 94406 70113.

రాజమండ్రి, ఆర్యాపురం గాంధీ బొమ్మ దగ్గర వ్యాపారాలకు, గోడౌన్‌కు గాని, హాస్పిటల్స్‌కు గాని అనుకూలమైన అన్ని వసతులు గల G+1 బిల్డింగ్ అద్దెకు కలదు. ✆ 93979 03331.

JOBS

Indian Homestores Supermarkets in EG & WG Dists. Walk-in- Interviews for Trainee. Branch Managers/ Exp. Branch Managers- 12,000/- to 15,000/- (CTC), Trainee Asst. Branch Managers- 8000/- to 10,000/- (CTC). ESI & PF. Cont. ✆ 87909 22667, 87909 22668, 87903 22772.

Job Supported Medical Coding & CPC Training for Bachelor & PG (Pharmacy, Nursing, Micro Biology, MLT) & BPT by Experts @ Joshi Medicode, Vizag. 9032795333.

రాజధాని అమరావతికి అతి సమీపంలో నిడమర్రుల గ్రామంలో CRDA అప్రూవల్‌తో ప్లాట్లు మీ జిల్లాలోనే ఉండి మార్కెటింగ్ చేయుటకు అనుభవజ్ఞులైన లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 83318 22223.

సరైన ఉద్యోగం కోసం సమయం & డబ్బు వృథా చేస్తూ అలసిపోయారా? కేవలం 3 నెలల్లో ప్రముఖ కంపెనీలలో ఇష్టంగా ఉద్యోగం పొందేందుకు Grow శిక్షణలో జాయిన్ అవ్వండి లేదా www.grow.org.inలో మీ పేరు నమోదు చేసుకోండి. ✆ Rjy - 91777 54681, Kkd - 84999 03308.

అర్జెంట్‌గా కావలెను. హైదరాబాద్, రాజమండ్రి, వైజాగ్, నక్కపల్లిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కంలో హెల్పర్స్, ప్యాకర్స్, సెూపర్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 7661801231

కాకినాడ పట్టణమందు ప్రఖ్యాతిగాంచిన రియల్ ఎస్టేట్ సంస్థనందు పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్, మార్కెటింగ్ మేనేజర్స్, సీనియర్ మార్కెటింగ్ మేనేజర్స్ మరియు టెలికాలర్స్ కావలెను. విద్య అర్హతతో సంబంధము లేకుండా మార్కెటింగ్‌పై ఆసక్తి ఉన్నవారు కూడా సంప్రదించగలరు. Target oriented cum Salary further details: N.Rajendra Prasad, DGM, Cell: 99632 64423.

డైరెక్ట్ జాబ్ నర్సింగ్ కేర్, పేషెంట్ కేర్ (M/F) స్టాఫ్ కావలెను. ఉచిత వసతి 8000-16000/- వరకు + భోజనం చదువున్నా లేకున్నా ✆ 9966310431/ 9010137634.

వర్క్ ఫ్రం హోమ్ (పార్ట్/ఫుల్ టైమ్) వెలనెస్ ఇండస్ట్రీలో వెలనెస్ కోచ్‌లుగా పనిచేయుటకు కావలెను. 18 సం॥లు నిండిన అందరూ అర్హులే. ట్రైనింగ్ ఇవ్వబడును. సం Rjy. ✆ 97058 77799.

జీతం: రూ.10,000/- + రూ.6,000/- (ఇన్సెంటివ్) = రూ.16,000/-. 2 వీలర్ సర్వీస్‌లో టెక్నికల్ నాలెడ్జ్ ఉన్న కస్టమర్ కేర్ అడ్వైజర్స్ (జెంట్స్) కావలెను. ఇంటర్వ్యూ: ఉ॥ 10 నుండి 12 వరకు. Cont: ఉమామహేశ్వరరావు, శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, అపోలో హాస్పిటల్ తరువాత, మెయిన్‌రోడ్, కాకినాడ.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 8 వేలు, భో+వసతి ఫ్రీ. సం॥ పాస్టర్ శామ్యేల్. ✆ 95736 02911/ 83418 26233.

Foton Decors సంస్థలో అమలాపురం నందు పనిచేయుటకు టూవీలర్ మరియు అనుభవం కలిగిన మార్కెటింగ్ పర్సన్స్ కావలెను. ✆ 98859 99787.

హైదరాబాద్ కూకట్‌పల్లి JNTU దగ్గర బాయ్స్ హాస్టల్లో ఉండి పనిచేయుటకు భార్య భర్తలు కావలెను. Contact Cell: 9246917170.

రాజమండ్రి, కంటికొండ, కాకినాడ, తునిలలో ప్రా కంలు, ATMలో సెక్యూరిటీ గార్డ్స్, సెూపర్వైజర్స్, డ్రైవర్స్ - జీ: 6500 to 9500/-, రూ.+భో+వ. రాజ్ సెక్యూరిటీ, దివాన్‌చెరు, Rjy, ✆ 93922 69369.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

MARKETING / SALES

Wanted Experienced Agri Graduates/ Diploma Candidates for Marketing Seeds Based at Tirupathi, Rajahmundry, Hyderabad & Nizamabad. Apply gkindianhynas@gmail.com, GKB Pvt Ltd, Hyderabad.

TOURS & TRAVELS

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd., ✆ 97016 95555.

నెక్ కోడిగ్రుడ్ల ధర

తూర్పుగోదావరి జోన్ రైతు ధర రూ. 3-57 పై॥

గోదావరి జోన్ రైతు ధర రూ. 3-57 పై॥

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈనాడు పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

'వారం రోజులు పురుషోత్తపట్నంలోనే ఉంటా'



పెదకొండేపూడి వద్ద పైపులైను పనులను పరిశీలిస్తున్న మంత్రి దేవినేని

పెదకొండేపూడి(సీతానగరం): పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేయాలని, జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పథకం వద్దనే ఉంటూ పనులను పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. దాంతో మంగళవారం రాత్రి 7 గంటల సమయంలో మంత్రి దేవినేని పథకం వద్దకు వచ్చి పనులను పరిశీలించారు. ప్రెజర్‌మైన్ పైపులైను పనులకు సంబంధించి మిగిలిపోయిన గొట్టాల పనులతోపాటు వెల్డింగ్ పనులను మండలంలోని పెదకొండేపూడి వద్ద పరిశీలించారు. సుమారు 45 ప్రాంతాల్లో జాయింట్లకు వెల్డింగ్‌తోపాటు 15 మీటర్ల పొడవునా గొట్టాలను దింపాల్సిన పనులు పూర్తి చేయాల్సి ఉందని గుర్తించారు. ఇప్పటి వరకు ఉన్న ఇబ్బందులను అర్థం చేసుకున్నామని, ప్రస్తుతం వర్షాలు కూడా లేనందున మూడు రోజుల్లో పనులు పూర్తిచేయాలని మంత్రి సూచించినట్లు తెలిసింది. అయితే మంత్రి రాత్రి 7 గంటల సమయంలో ఆకస్మికంగా రావడం, జలవనరులశాఖ అధికారులంతా జగ్గంపేట బహిరంగ సభకు వెళ్లడంతో అధికారులు అందుబాటులో లేకపోవడంతో నిర్మాణ సంస్థ ఉద్యోగులతోనే పనులపై మాట్లాడారు. వారం రోజులపాటు తాను పురుషోత్తపట్నంలోనే ఉంటూ పనులు పర్యవేక్షిస్తానని, ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని మంత్రి వారిని కోరినట్లు తెలిసింది. అయితే రామచంద్రపురం వద్ద తారకరామవరం ఆవ నుంచి వచ్చే ఊట నీటి వల్లే గొట్టాలు పైకిలేచిపోయి సహకరించకపోవడం వల్ల సకాలంలో పైపులైను పనులు పూర్తిచేయలేకపోయామని నిర్మాణ సంస్థ ప్రతినిధులు ఆయనకు వివరించినట్లు తెలిసింది. కాగా మంత్రి దేవినేని పురుషోత్తపట్నంలోనే ఉంటూ రాత్రికి కూడా పనులు పర్యవేక్షిస్తారనే సమాచారం అందుకున్న జలవనరులశాఖ అధికారులంతా జగ్గంపేట సభ పూర్తవగానే పురుషోత్తపట్నం చేరుకున్నారు.



జక్కంపూడి విజయలక్ష్మిని అడ్డుకుంటున్న పోలీసులు

జక్కంపూడిని అడ్డుకున్న పోలీసులు

ముగ్గళ్ల(సీతానగరం), న్యూస్‌టుడే: భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని విన్నవించడానికి ముఖ్యమంత్రి వద్దకు వెళ్తుంటే పోలీసులు అడ్డుకోవడం సరికాదంటూ వైకాపా నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి ఆందోళన వ్యక్తం చేశారు. సీతానగరం మండలంలోని ముగ్గళ్ల వద్ద మంగళవారం ఉదయం ఆమెను పోలీసులు అడ్డుకుని రాజమహేంద్రవరం పంపించేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పురుషోత్తపట్నం ఎత్తిపోతల భూసేకరణలో విలువైన భూములను కోల్పోయిన రైతులకు పరిహారం ఇవ్వకుండానే పనులు చేయడం శోచనీయమన్నారు. రావాల్సిన పరిహారం రైతులకు రాలేదని వారు న్యాయపోరాటానికి వెళ్తే ఈ ప్రభుత్వం వారిపై కక్షగట్టి వారికి సొమ్ము రాకుండా వేధించడం దారుణమన్నారు. సాగునీరు విడుదల చేయకుండా మోటార్లు ప్రారంభించడం విడ్డూరమన్నారు. ప్రజలను మభ్యపెడుతూ పాలన సాగుతోందన్నారు. తమకు వచ్చిన కష్టాన్ని పెదవి విప్పి చెప్పుకునేందుకు కూడా రైతులకు అవకాశం లేకపోవడం విచారకరమన్నారు. ప్రతిపక్ష నాయకులను కూడా వెళ్లనీయకుండా అడ్డుకోవడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె వెంట పెద పాటి డాక్టరుబాబు, గుర్రాల స్వామి, పీపీ రాజు తదితరులున్నారు.

విమానాశ్రయం పనులు త్వరగా పూర్తవ్వాలి

ఏపీడీని ఆదేశించిన సీఎం

కోరుకొండ: విమానాశ్రయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం పురుషోత్తపట్నం వెళ్లేందుకు ప్రత్యేక విమానంలో ఆయన ఇక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ రాజకిశోర్‌లను ఎయిర్‌పోర్టులో జరుగుతున్న పనుల విషయం ప్రస్తావించారు. ప్రధాన పనులు, జరుగుతున్న తీరు, గుత్తేదారులు చేస్తున్న పనుల గురించి ఆరా తీశారు. ఎప్పటికి పనులు పూర్తవుతాయని అడిగారు. రన్‌వే విస్తరణ పనులు చాలా వేగవంతంగా జరుగుతున్నాయని, అనుకున్న సమయానికన్నా ముందుగానే రన్‌వే పూర్తవుతుందని ఏపీడీ సీఎంకు వివరించారు. వచ్చే ఏడాది బోయింగ్ వంటి పెద్ద విమానాల రాకపోకలకు అనుకూలంగా విమానాశ్రయం తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇక్కడి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరిన ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే ద్వారా విమానాశ్రయంలో జరుగుతున్న పనులను పరిశీలించినట్లు ఏపీడీ 'న్యూస్‌టుడే'కి తెలిపారు.

విద్యా వ్యవస్థ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి

యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

అయినవిల్లి, న్యూస్‌టుడే: విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి తప్ప, విద్యాహక్కు చట్టానికి తిలోదకాలు ఇవ్వకూడదని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన మంగళవారం ముక్తేశ్వరంలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్యంగా ఉచిత విద్య అందించే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పించుకునే ధోరణిని విడనాడాలని ఆయన కోరారు. స్వాతంత్ర్యం వచ్చి ఇంత కాలమైనా ప్రాథమిక విద్యకు తగినంత బడ్జెట్ కేటాయించకపోవడం వల్లే సామాన్య, మధ్య తరగతి కుటుంబాల వారు పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల చట్టం-2017 ద్వారా కార్పొరేట్ శక్తులు పాఠశాల విద్యలో మరింత చొరబడేందుకు అవకాశం ఉందని, అందువల్ల ఆ చట్టాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రత్యేకించి 5, 8 తరగతులకు డిటెన్షన్ విధానం ప్రవేశపెట్టాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయం వల్ల ప్రాథమిక విద్యకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ఆ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరిమార్కెట్

కొబ్బరి (వెయ్యికాయల్లో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	8,600
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ:	
గండేరా	10,000
గటగట	6,500
కొత్తకాయ:	
గండేరా	9,500
గటగట	6,000
నీటికాయ(వెయ్యింటికి):	
పాత(ముక్కుడు)కాయ	7000 -7,500
కొత్త(పచ్చి)కాయ	8,000-8,500
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	2100
1 కిలోకు	160

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కింటికి

రకం	గరిష్ఠ రూ.	కనిష్ఠ రూ.
కర్పూర	400	200
చక్కెర (తెలుపు)	400	150
చక్కెర (ఎరుపు)	600	300
అమృతపాణి	400	250
బుషావళి	250	100
దేశవాళి (బొంతఅరటి)	350	100

చికెన్ ధర కిలోకు రూ॥లలో (వెన్‌కాబ్)

ఫారంరేటు	73-00
రిటైల్ లైవ్	87-00
డ్రెస్	122-00
స్కిన్‌లెస్	144-00

రొయ్యల ధరలు - అమలాపురం

వనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.లలో)

20 కౌంట్ -	620	42 కౌంట్ -	380	63-70 కౌంట్ -	300
25 కౌంట్ -	520	43-45 కౌంట్ -	350	73-80 కౌంట్ -	280
30 కౌంట్ -	440	46-47 కౌంట్ -	340	83-90 కౌంట్ -	260
32 కౌంట్ -	420	50 కౌంట్ -	340	93-100 కౌంట్ -	240
40 కౌంట్ -	400	51-60 కౌంట్ -	320		



మారేడుమిల్లి 'వనవిహారి' వద్ద పర్యాటకుల సందడి

మారేడుమిల్లికి పోటెత్తిన పర్యాటకులు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ఏజెన్సీలోని మారేడుమిల్లి ప్రాంతం మంగళవారం పర్యాటకులతో సందడిగా మారింది. వరుస సెలవులు రావడంతో వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చారు. దీంతో పర్యాటక ప్రాంతాలన్నీ రద్దీగా కనిపించాయి. కొద్ది రోజులుగా పర్యాటకులు తగ్గడంతో వ్యాపారాలు సాగక ఇబ్బంది పడిన వ్యాపారులు ఆనందం వ్యక్తం చేశారు. మారేడుమిల్లిలోని 'వనవిహారి' పర్యాటకులు, వాహనాలతో నిండిపోయింది. జలతరంగిణి, అమృతధార జలపాతాలు, కాఫీ తోటలు, జంగిల్‌స్టార్ నేచర్ క్యాంపు, తదితర ప్రాంతాలు పర్యాటకులతో సందడిగా మారాయి. బొంగుచికెన్ దుకాణాల వద్ద రద్దీ నెలకొంది. పలుచోట్ల వాహనాలను రోడ్లపైనే నిలిపేయడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

మంత్రి దృష్టికి నర్సరీ రైతుల సమస్యలు

కడియం, న్యూస్‌టుడే: కాకినాడ ఆర్అండ్‌బి అతిథి గృహంలో విద్యుత్‌శాఖ మంత్రి కిమిడి కళా వెంకట్రావును కడియం మండలంలోని నర్సరీ రైతుల తరపున ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రైతు ప్రతినిధులు మంగళవారం కలసి వినతిపత్రం అందజేశారు. రైతుల సమస్యలను మంత్రికి వివరించారు. దీనికి స్పందించిన మంత్రి ముఖ్యమంత్రితో కలసి చర్చిస్తానని హామి ఇచ్చారు. విద్యుత్తుశాఖ ఉన్నతాధికారులకు రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని ఆదేశాలు జారీ చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ, నర్సరీ అసోసియేషన్ అధ్యక్షుడు పుల్లా సత్యనారాయణ, బోడపాటి గోపి, గెడ్డం శివ, రంపం గోపాలకృష్ణ, పలువురు నర్సరీ రైతులు పాల్గొన్నారు.

ప్రీమియం నంబర్లకు నేటి నుంచి వేలంపాట

భానుగుడి సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: ఏపీ 05డీవీ (కాకినాడ), ఏపీ 05డిడబ్ల్యూ సిరీస్‌కు సంబంధించిన ప్రీమియం నంబర్ల వేలం పాట బుధవారం నుంచి ఈనెల 19 వరకు కాకినాడ ప్రాంతీయ రవాణా కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆర్టీవో అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సిరీస్‌లో మిగిలిన 66 ప్రీమియం నంబర్లుకు వేలం పాట నిర్వహిస్తారన్నారు. ఆసక్తిగల వాహనదారులు రవాణాశాఖ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు హాజరు కావాలన్నారు.

39 మంది అభ్యర్థుల నామపత్రాల ఉపసంహరణ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ఎన్నికల్లో పోటీచేసేందుకు దరఖాస్తు చేసిన అభ్యర్థులలో 39 మంది మంగళవారం తమ నామపత్రాల ఉపసంహరించుకున్నారు. ఈ విషయాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్. అలీంబాషా తెలిపారు. మంగళవారం నాటికి మొత్తంగా 50 మంది తమ నామపత్రాలను ఉపసంహరించుకున్నారు. ఇంకా పోటీకి అర్హత సాధించిన అభ్యర్థులలో 399 మంది ఉన్నారు. బుధవారం నామపత్రాల ఉపసంహరణకు గడువు ముగుస్తుంది.

ప్రాణాంతక నిర్లక్ష్యం

- సకాలంలో ఆక్సిజన్ అందించకపోవడంతో పరిస్థితి విషమం
- అత్యంత ప్రమాదకర పరిస్థితిలో బాలుడు సుధీర్‌వర్మ
- ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని కుటుంబికుల ఆరోపణ



ఆసుపత్రిలో కొన ఊపిరితో ఉన్న బాలుడు

అల్లవరం, న్యూస్‌టుడే: ప్రాణవాయువు తోడుంటేనే కానీ బతకలేని ఆ బాలుడికి ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం ప్రాణం మీదకు తెచ్చింది.. తమ బిడ్డ బాగుపడతాడని ఆశతో ఆసుపత్రికి తీసుకెళ్లిన ఆ తల్లికి తీరని ఆవేదన మిగిల్చింది.. కృత్రిమ ప్రాణవాయువు లేకుంటే బతకలేడని తెలిసి కూడా ఖాళీ సిలెండర్లతో సిబ్బంది పాల్పడిన నిర్లక్ష్యానికి ఆ కుటుంబాన్ని దుఃఖసాగరంలోకి నెట్టేసింది. గుండె, శ్వాశకోస సంబంధిత అరుదైన వ్యాధితో బాదపడుతున్న అల్లవరం మండలం రెల్లుగడ్డకు చెందిన సుధీర్‌వర్మ(12) అమలాపురంలోని కిమ్స్ వైద్యకళాశాల అత్యవసర విభాగంలో అత్యంత ప్రమాదకర పరిస్థితికి చేరి కొన ఊపిరితో మృత్యువుకు చేరవయ్యాడు. ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యమే తమ బిడ్డ ప్రాణాపాయ స్థితికి చేర్చిందని బాలుని తల్లి మంగాలక్ష్మి గుండెలవిసేలా రోదిస్తోంది. లక్షల్లో ఒకరికి అరుదుగా వచ్చే 'పల్మనేరియా హైపర్‌టెన్షన్' వ్యాధితో బాధపడుతున్న సుధీర్‌వర్మ అనుక్షణం కృత్రిమ శ్వాస లేకుంటే బతకలేని పరిస్థితి. నాలుగేళ్ల కితం బయటపడ్డ ఈ వ్యాధి చికిత్స కోసం తిరగని ఆసుపత్రి లేదు. అప్పటి నుంచి బాలుని వెంటే కృత్రిమ వాయువు అందించే ఆక్సిజన్ సిలిండర్లు తోడుంచి శ్వాస అందిస్తూ కాపాడుకుంటున్నారు. ఎక్కడ చికిత్స అందుతుందని తెలిసినా.. తమ బిడ్డ జబ్బు నయమవుతుందన్న ఆశతో అక్కడికి పరుగులు పెట్టడమే వీరికి తెలిసిన మార్గం. అమలాపురం కిమ్స్ వైద్యకళాశాలలో ఈ వ్యాధికి సంబంధించిన నిపుణుడు వస్తున్నారని తెలిసి సంప్రదించారు. బాలుడికి ఆక్సిజన్ లేకుంటే బతకలేడన్న వివరాలు తెలిపగా అన్నీ తాము చూసుకుంటామని తీసుకురండని ఆసుపత్రి వర్గాలు హామీ ఇవ్వడంతోనే సోమవారం మధ్యాహ్నం 1.50 గంటల సమయంలో సుధీర్‌వర్మను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తీసుకువచ్చారు. అంబులెన్స్ నుంచి తానే స్వయంగా దిగిన సుధీర్‌వర్మ ఆసుపత్రి సిబ్బంది తీసుకొచ్చిన ఆక్సిజన్‌తో కూడిన చక్రాల కుర్చీలో కూర్చోగా ఆపై ఆసుపత్రి ఓపీ విభాగానికి తీసుకువెళ్లారు. తీసుకెళ్లిన అయిదు నిమిషాల వ్యవధిలోనే తనకు శ్వాస అందడం లేదని కేకలు వేసి బాలుడు చెపుతున్నా.. ఎవ్వరూ పట్టించుకోలేదని తల్లి చెపుతోంది. ఒక దశలో కుర్చీలో నుంచి పైకికూడా లేచి కేకలు వేశాడని.. తాము ఆందోళనతో మరో సిలిండర్ పెట్టాలని వేడుకున్నామని చెప్పింది. వేరొక సిలిండర్ తెచ్చేలోగా సుధీర్‌వర్మ శరీరం నల్లగా మారిపోవడంతో పాటు పెదవులు, గోళ్లు పచ్చబడిపోయి అసస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడని రోదిస్తూ తెలిపింది. ఇంకో సిలిండర్ కూడా ఆక్సిజన్ లేనిదే తెచ్చారని.. అత్యవసర విభాగంలోకి తీసుకెళ్లగా అక్కడా ఆక్సిజన్ మాస్కులు లేకపోవడంతో సుమారు 15 నిమిషాలకు పైగా జాప్యం జరిగిపోగా తన కుమారుడి పరిస్థితి మరీ విషమించిందని వాపోయింది. ఇంటివద్ద సోమవారం తలకు క్షవరం చేయించుకుని స్నానం చేసి తానే స్వయంగా భోజనం చేసిన బిడ్డను ఇక్కడకి తీసుకొచ్చి చేతులారా చంపుకున్నామని తల్లి మంగాలక్ష్మి రోదిస్తోంది. బాలుడి పరిస్థితి గురించి తెలిసి కూడా ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే ఈ పరిస్థితి దాపురించిందని సుధీర్‌వర్మ చిన్నాన్న, పెదనాన్నలు శ్రీనివాస్, సత్యనారాయణలు కన్నీరుమున్నీరవుతున్నారు.

30 గంటల పాటు నాటకీయంగా...

సుమారు 15 నిమిషాల పాటు ప్రాణ వాయువు అందక అల్లాడిపోయిన సుధీర్‌వర్మ పరిస్థితి నిజానికి అప్పుడే విషమించిందిని.. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు జరిగిన ఈ సంఘటన తరువాత వెంటిలేటర్ ఏర్పాటుచేసి తమ బిడ్డకు చికిత్స చేస్తున్నట్లు నటించారని బాలుని కుటుంబికులు ఆరోపిస్తున్నారు. తీరా మంగళవారం మధ్యాహ్నం అయ్యేసరికి బాలుడు దక్కడని వైద్యులు తెలిపారని చెపుతున్నారు. సుమారు 30 గంటలకు పైగా తతంగం నడిపి మంగళవారం రాత్రికి దాదాపు ప్రాణం లేని స్థితిలో బాలుడి దేహాన్ని చూపించారని వారు వాపోతున్నారు. రూ. 15 వేలు వరకు మందుల కోసం కూడా ఖర్చు పెట్టించారని చెప్తున్నారు.

'ఈనాడు' మానవీయ స్పందనకు దక్కని ఫలితం..

నాలుగేళ్లుగా సుధీర్‌వర్మ దీనిస్థితిపై స్పందించిన 'ఈనాడు' 'ఈటీవీ' జూన్ 21న 'ఊపిరి నిలపండి..' శీర్షికన మానవీయ కథనాన్ని ప్రచురించి ప్రసారం చేసింది. దీనికి పాఠకుల నుంచి అనూహ్య స్పందన లభించగా అనేక మంది బాలునికి ఆర్థిక సహాయం చేశారు. మరికొందరు నేరుగా బాలుని ఇంటికి వెళ్లి వైద్యానికయ్యే ఖర్చును తామే భరిస్తామని హామీ ఇచ్చారు. బాలుని బాగోగులకు ఖర్చుల నిమిత్తం రూ.3లక్షలు మేర దాతలనుంచి లభించాయి. మరి కొందరు గుప్తదానాలు చేశారు. కాకినాడకు చెందిన ఆక్సిజన్ సిలెండర్ల ఉత్పత్తిదారుడు రూ.20వేలు ఆర్థిక సాయం, సుధీర్‌వర్మకు కావాల్సినంతమేరకు ఆక్సిజన్ సిలెండర్లును ఉచితంగా అందించేందుకు ముందుకొచ్చారు. కాకినాడకు చెందిన మరోదాత తన వద్దనున్న విద్యుత్తు ద్వారా పనిచేసే ఆక్సిజన్ యంత్రాన్ని ఇటీవలే సమకూర్చారు. బాలుని దీనస్థితిని 'ఈనాడు' పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లింది. ఆయన స్పందించి పుదుచ్చేరిలోని ప్రఖ్యాత జిప్‌మెర్ ఆసుపత్రి వైద్య నిపుణులతో చర్చించారు. వారు త్వరలోనే కబురు చేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇంతలోనే సుధీర్‌వర్మకు ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం రూపంలో ఆయువు తీరిపోవడం 'ఈనాడు' చూపిన మానవీయ ప్రయత్నానికి ఫలితం దక్కకుండా పోయిన పరిస్థితి ఎదురైంది.



ఊపిరి నిలపండి

బాలుడు సుధీర్‌వర్మ దీనస్థితిపై 'ఈనాడు' ప్రచురించిన కథనం

అయ్యో అమ్మ...

తల్లిని ఇంటి నుంచి గెంటేసిన కుమారులు



తాళం వేసిన ఇంటి మెట్లపై నిద్రిస్తున్న వృద్ధురాలు

కాకినాడ క్రైం: భరతమాత తన దాస్య శృంఖలాలను తెంచుకున్న రోజు అంతా ఆనందంగా పండగ చేసుకుంటే... ఓ తల్లిమాత్రం ఆవేదనతో కుమిలిపోయింది. నవ మాసాలు మోసి కని పెంచిన ఆ తల్లి పట్ల ఆస్థి కోసం ఇద్దరు కుమారులు మంగళవారం అర్ధరాత్రి కట్టుబట్టలతో ఇంట్లో నుంచి గెంటేసి, గిన్నెలను విసిరేసిన వారి కాఠిన్యం చూసి ఇరుగుపొరుగు నివ్వెరపోయారు. బాధితురాలి కుమార్తె వరలక్ష్మి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ గొడారిగుంట సీతారామ్‌నగర్‌కు చెందిన అయినాల సూర్యకాంతం(70)కు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. సూర్యకాంతం భర్త కొద్ది నెలల క్రితం కుమారుల దాడిలో గాయాలపాలై మంచం పట్టి మృతి చెందాడు. ఈ దంపతులకు నిడదవోలులో 70 సెంట్ల పొలం ఉంది. కాకినాడ సీతారామ్‌నగర్‌లో వీరు నివసిస్తున్న ఇల్లు రెండు పోర్షన్ల ప్రాంగణం. అందులో ఒక పోర్షన్‌లో వృద్ధులిద్దరూ ఉంటూ మరో పోర్షన్‌ను అద్దెకిచ్చి పొలం దిగుబడి డబ్బులు, ఓ పోర్షన్ అద్దె డబ్బుతో బతుకీడ్చేవారు. కాంట్రాక్టరు వ్యాపారంలో స్థిరపడ్డ చిన్న కుమారుడు అప్పు తెస్తున్నానంటూ ఇంటి పత్రాలపై నిరక్షరాస్యులైన తల్లిదండ్రులతో సంతకాలు చేయించాడు. ఓ పోర్షన్‌ను తన పేరున రాయించుకున్నాడు. అంతకు ముందు పొలాన్ని తమ పేరున రాయాలంటూ చిన్నకుమారుడితో పాటు పెద్దకుమారుడు తల్లిదండ్రులను బలవంతం చేశాడు. పొలం కోసం అయిన గొడవల్లో కుమారుల దాడితో మంచం పట్టిన తండ్రి వీరరాఘవులు కొద్ది కాలానికి చనిపోయాడు. నాటి నుంచి చిన్న కుమారుడు తల్లిని వేధిస్తూ ఉండేవాడు. అదే సమయంలో పెద్ద కుమారుడు సత్యనారాయణ వృద్ధురాలి పోర్షన్‌లో అద్దెకు ఉంటున్న వారిని బలవంతంగా ఖాళీ చేయించి ఆ ఇంట్లోకి చేరాడు. ఇల్లు ఖాళీ చేయాలంటూ చిన్న కుమారుడు, ఇల్లు తన పేరున రాయాలంటూ పెద్ద కుమారుడు వేధించడంతో దిక్కుతోచని వృద్ధురాలు కోర్టును ఆశ్రయించింది. అప్పటికి గానీ తెలియలేదు... చిన్న కుమారుడు ఇల్లు తన పేరున రాయించుకున్నాడని. అంతకు ముందే వృద్ధులిద్దరూ తమకు కుమారుల నుంచి జీవన భృతి ఇప్పించాలంటూ కోర్టును ఆశ్రయించగా కోర్టు ఆ దిశగా ఆదేశాలు జారీ చేసింది. వారు ఏ ఒక్క నెలా జీవన భృతిగా తల్లిదండ్రులకు ఒక్క పైసా అయినా ఇవ్వలేదు. కుమారుల ధిక్కారాన్ని కోర్టుకు వివరిస్తూ తన ఇంటిని తనకు తిరిగి ఇప్పించాలంటూ వృద్ధురాలు కోర్టుకు విన్నవించింది. కోర్టు విచారణ పూర్తి కాకుండానే సోమవారం రాత్రి తల్లి వద్దకు వచ్చిన చిన్న కుమారుడు ఆమెతో వాగ్వాదానికి దిగి దాడి చేశాడు. ఇంటిని ఖాళీ చేయాలంటూ హుకుం జారీ చేశాడు. వృద్ధురాలు నిరాకరించడంతో దాడికి పాల్పడ్డాడు. అందుకు పెద్దకుమారుడూ తోడవడంతో స్థానికులు వృద్ధురాలికి అండగా నిలిచారు. తిరిగి ఆమెను ఇంటిలోనికి పంపేశారు. మళ్లీ ఇద్దరు కొడుకులు మంగళవారం తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో వచ్చారు. వృద్ధురాలిపై దాడిచేసిన చిన్నకుమారుడు ఆమెను ఇంట్లో నుంచి వాకిట్లోకి లాగేశాడు. ఆమె వంట కోసం వినియోగించుకుంటున్న గిన్నెలను రోడ్డుపై విసిరేసి తలుపు తాళం వేశాడు. తాళం చెవి తీసుకొని అక్కడ నుంచి వెళ్లిపోయాడు. బిక్కు బిక్కుమంటూ రోడ్డున పడ్డ ఆ వృద్ధురాలు నడుస్తూ నీరసించి స్పృహ కోల్పోయి కిందికి పడిపోగా స్థానికులు తిరిగి ఇంటిప్రాంగణంలో వదిలి వెళ్లారు. తాళం వేసి ఉన్న తన ఇంటి మెట్ల మీదే ఉంటూ ఆ తల్లి కాలం వెళ్లదీస్తోంది.

చలనచిత్రాలు **తిరుమల** - నేనే రాజు నేనే మంత్రి, **వీర్‌కమల్**- లై, **ఆనంద్**- లై, **అంజని** - నక్షత్రం, **సంగీత్**- నేనే రాజు నేనే మంత్రి, **గీత్**- టాయిలెట్, **దేవీస్ర్కీన్ 1**- నేనే రాజు నేనే మంత్రి, **దేవీస్ర్కీన్ 2**- ఫిదా, **దేవీస్ర్కీన్ 3**- గౌతమ్‌నంద, **శ్రీప్రియ**- జయ జానకి నాయక, **పద్మప్రియ** - జయ జానకి నాయక, **సిఅండ్‌సి 1**- జయ జానకి నాయక, **సిఅండ్‌సి 2**- జయ జానకి నాయక, **లక్ష్మి** - లై, **మయూరి** - లై, **సత్యగౌరి** - నిన్నుకోరి.

కాకినాడ నగరం

నిన్నటి మార్కెట్ ధరలు (కిలో 1కి ధర రూ.లలో)

టమోటా-42, వంకాయలు-34, బెండకాయలు-28, బీరకాయలు-20, దొండకాయలు-28, కాకరకాయలు-24, పచ్చిమిరప-42, 55, క్యాబేజీ-24, క్యారెట్-30, బీట్‌రూట్-26, గోరుచిక్కుడు-26, దోసకాయ-14, ఆనపకాయ-14, 16, ఉల్లి- 22,24, బంగాళా దుంపలు-11, 15, అల్లం-65.

మువ్వన్నెల రెపరెపలు



దేశభక్తి గీతానికి రవీంద్రభారతి విద్యార్థుల ప్రదర్శన

త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. పిల్లలు స్వేచ్ఛా విహంగల్లా విహరించారు. విద్యాలయాలు... కార్యాలయాల్లో జెండా పండగ ఘనంగా జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలు.. స్ఫూర్తిదాయక ప్రసంగాలు.. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవాలతో సందడిగా సాగింది.



సాధన పబ్లిక్ స్కూల్లో జెండా పండుగ సందడి



అశోక్‌నగర్ భాష్యం పాఠశాల విద్యార్థుల జాతీయ గీతాలాపన నృత్య రూపకం



ఏపీఎన్జీవో భవన్‌లో జాతీయ జెండా ఎగురవేసి మాట్లాడుతున్న ఏపీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు బూరిగ ఆశీర్వాదం



దేశ నాయకుల చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న జడ్పీ ఛైర్మన్ నవీన్‌కుమార్. చిత్రంలో సీఈవో పద్మ తదితరులు

మహోన్నత వ్యక్తుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

బాలాజీ చెరువు, కాకినాడ: మహోన్నత వ్యక్తుల త్యాగఫలమే స్వాతంత్ర్యమని మూడో అదనపు జిల్లా జడ్జి ఎన్.మాల్యాద్రి పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ కోర్టుల ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బచ్చు రాజేష్ అధ్యక్షత జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి ఎన్.మాల్యాద్రి మాట్లాడుతూ స్వతంత్ర్య కాంక్షను నెరవేర్చిన నిజమైన యోధులు మన మహోన్నత నేతలని కొనియాడారు. కార్యక్రమంలో నాలుగో అదనపు జిల్లా జడ్జి బి.గాయత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్యపు కాంక్ష నెరవేరినా వాటి ఫలాలు మరింతగా అందవలసి ఉన్నాయన్నారు. ఏజీపీ కాకర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సర్వమత, సర్వమానవ సౌభ్రాతృత్వానికి భారతదేశం ప్రతీక అన్నారు. జడ్జి మాల్యాద్రి జాతీయ జెండాను ఆవిష్కరించారు, సీనియర్ న్యాయవాదులతో పాటు వయోవృద్ధులను సన్మానించారు.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కలెక్టరేట్‌లో జెండా ఎగురవేసిన కలెక్టర్

కాకినాడ కలెక్టరేట్: కలెక్టరేట్‌లో మంగళవారం భారత 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రా జాతీయ జెండాను ఎగురవేసి, వందనం చేశారు. స్వాతంత్ర్య ఫలాలు అందరికి పూర్తిస్థాయిలో అందాలన్నారు. గత కొన్నేళ్లుగా కలెక్టరేట్‌లో జెండాను సంయుక్త కలెక్టర్ ఎగురవేస్తున్నారు. ఈసారి మాత్రం గతానికి భిన్నంగా కలెక్టర్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జేసీ-2 రాధాకృష్ణమూర్తి, డీఆర్వో జితేంద్ర, కలెక్టర్ పరిపాలనాధికారి భీమారావు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎస్పీ, అధికారులు



జగన్నాథపురంలో రెల్లిసంఘం నాయకుల ఆధ్వర్యంలో రూపొందించిన భారీ పతాకం



తెదేపా కార్యాలయంలో..



జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో..



జిల్లా భాజపా కార్యాలయం వద్ద...



వైకాపా కార్యాలయం వద్ద...



దేశ సంస్కృతిని తెలియజేస్తూ రాజాట్యాంకు పార్కులోని స్కేటింగ్ మైదానంలో శ్రీసూర్య నృత్య నికేతన్‌కు చెందిన 400మంది చిన్నారుల కుండపై చేసిన నృత్యాలు అందరినీ కట్టిపడేసాయి.

ఉద్యోగులకు పురస్కారాలు

జిల్లాస్థాయిలో కాకినాడలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కళా వెంకటరావు నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న...



ఎం.లక్ష్మీనారాయణ (తహసీల్దారు, కలెక్టరేట్), ఎన్.నాగేశ్వరారవు (ఏడీ, వ్యవసాయశాఖ), పి.వీరభద్రరావు (అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్), డాక్టర్ శ్యామ్‌సుందర్, మెడికల్ ఆఫీసర్(ఆయుర్వేదిక్), టి.బాలకృష్ణ (ఏఎస్‌వో), ఎం.శివకుమార్ (ఫారెస్ట్‌రేంజ్ ఆఫీసర్), పి.రవి, ఏపీఆర్‌వో(డీపీఆర్‌వో), డాక్టర్ బి.మాణిక్యాంబ, జీజీహెచ్



ఎన్‌వీ సత్యనారాయణ (పరిశ్రమలశాఖ), జి.రామనాయుడు (డిప్యూటీ జైలరు), డాక్టర్ ఎం.శ్యామలాదేవి (జీజీహెచ్), ఇ.రాంబాబు (ఈఈ, ఎస్ఎస్ఏ), డాక్టర్ ఎన్.కిషోర్ (ఏపీవో, ఎస్సీ కార్పొరేషన్), ఆర్.ప్రవీణ్ (ఎంవీఐ), షేక్‌ఆయోషా ఉస్మానీ (ఏఎంవీఐ), ఎంజేవీఎస్ఆర్ వర్మ (సీనియర్ అసిస్టెంట్) జి.స్వరాజ్యలక్ష్మి (టైపిస్టు)

కాకినాడ నగరం

ముకుందా.. ముకుందా.. కృష్ణా

గోకులంలో ఉత్సాహంగా వేషధారణ పోటీలు స్వామివారికి 108 పిండివంటల నివేదన



గోపికా కృష్ణుల వేషధారణలో చిన్నారులు



గోపికా,కృష్ణుల నృత్యం



శ్రీకృష్ణ వేషధారణలో చిన్నారులు



గోకులంలో 108 రకాల పిండివంటలతో స్వామివారికి నైవేద్యం

గాంధీనగర్, న్యూస్‌టుడే: గోకులంలో చిన్నికృష్ణయ్యల సందడి కనువిందు చేసింది. బాలకృష్ణున్ని కీర్తిస్తూ ముకుందా ముకుందా.. కృష్ణా ముకుందా ముకుందా అంటూ చిన్నారులు చేసిన నృత్యాలను అబ్బుర పరిచాయి. నగరంలో మధురానగర్‌లో గల గోకులంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించి 108 పిండివంటలతో నివేదన గావించారు. సాయంత్రం వయోభేదం లేకుండా చిన్నారులు శ్రీకృష్ణవేషధారణల పోటీలో పాల్గొనగా, వారి తల్లిదండ్రులు, భక్తజనంతో ఆప్రాంతం కోలాహలంగా కనిపించింది. కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి పాల్గొన్నారు. ఉట్టికొట్టే ఉత్సవం ఉత్సాహభరితంగా సాగింది.



సమావేశంలో పాల్గొన్న స్థానిక నాయకులు

40 మందితో వైకాపా జాబితా విడుదల

కాకినాడ, న్యూస్‌టుడే: గత రెండు రోజులుగా సుదీర్ఘంగా చర్చించిన వైకాపా నేతలు ఎట్టకేలకు రాత్రి 10 గంటల తరువాత అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. మొత్తం ఎన్నికలు జరుగుతున్న డివిజన్లలో తొలి జాబితాలో 40 మంది అభ్యర్థుల పేర్లతో అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. ఇంకా ఎనిమిది డివిజన్లకు సంబంధించిన అభ్యర్థుల వివరాలను ప్రకటించాల్సి ఉంది. 1, 2, 3, 16, 18, 28, 33, 49 డివిజన్లకు అభ్యర్థులను ప్రకటించలేదు.

డివిజన్	అభ్యర్థి పేరు	డివిజన్	అభ్యర్థి పేరు
4	పలక సూర్యకుమారి	26	మచ్చా లోకేష్ వర్మ
5	కె.సరోజ	27	వారిపల్లి వెంకటరమణమ్మ
6	అమలదాసు చిరంజీవి	29	సిరియాల చంద్రరావు
7	ఎన్.భ్రమరాంబ	30	రాగిరెడ్డి చంద్రకళా దీపిక
8	చిట్టినీడు సత్యవతి	31	బంగారు ఆదిలక్ష్మి
9	కంపర రమేష్	32	రోకళ్ల సత్యనారాయణ
10	దాసరి సూర్యనారాయణమ్మ	34	పసుపులేటి వెంకటలక్ష్మి
11	మెర్ల వరలక్ష్మి	35	బెండా విష్ణుమూర్తి
12	బోదిరెడ్డి పుష్ప	36	బెజవాడ దుర్గాదేవి
13	ఎండీ అస్కర్	37	కర్రి దేవిక
14	అంకాడి సత్తిబాబు	38	యార్లగడ్డ పద్మజ
15	పినబోతు సత్తిబాబు	39	బాదం మంగారత్నం
17	ఎ.వి.వి.సత్యవిజయ్	40	బసవ సత్యకుమారి
19	సిద్ధాంతపు రాజు	41	పెద్దిరెడ్డి రామలక్ష్మి
20	పెసంగి మోహన్	43	కోకా వెంకటగిరి
21	బుర్రా విజయకుమారి	44	ఇంటి గంగారత్నం
22	మల్లా కిషోర్	45	తిరుమల శెట్టి మేనీ
23	మీసాల శ్రీదేవి	46	ర్యాలీ రాంబాబు
24	మీసాల ఉదయ్‌కుమార్	47	రాజాలపు వెంకటలక్ష్మి
25	బత్తిన చిన్నతల్లి	50	ఐ.శ్రీనివాస్

కాపులకు రిజర్వేషన్లు ఇవ్వాలి

తూరంగి, న్యూస్‌టుడే: కాపులకు రిజర్వేషన్లు కల్పించాలని నాయకుడు జానపాముల నాగబాబు డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం కాకినాడగ్రామీణ మండలం ఇంద్రపాలెం గ్రామంలో ముద్రగడ పాదయాత్రకు సంఘీభావంగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ కాపులకు రిజరేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, తక్షణం చంద్రబాబు హామీని నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో గుగ్గిల దేవి, కె.సత్యవతి, బాబి తదితరులు పాల్గొన్నారు.

'కమ్మ సామాజిక వర్గానికి న్యాయం చేయాలి'



మాట్లాడుతున్న ఐలా అధ్యక్షుడు అజయ్‌కుమార్, వేదికపై మాజీ ఎమ్మెల్సీ భాస్కరరామారావు

నాగమల్లితోట, న్యూస్‌టుడే: కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో తెదేపా కమ్మ సామాజికవర్గానికి ఒక్క సీటు కూడా కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేసిందని ఐలా అధ్యక్షుడు గోళ్లమూడి అజయ్ కుమార్ ఆరోపించారు. మంగళవారం కాకినాడలో కమ్మసామాజిక సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. అజయ్‌కుమార్ అధ్యక్షత వహించగా, మాజీ ఎమ్మెల్సీ బొడ్డు భాస్కరరామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి తెదేపాకు అండగా సేవలందిస్తున్నాం. అయినా మా సామాజిక వర్గానికి సీటు కేటాయించకపోవడం దురదృష్టకరం. బుధవారంలోగా న్యాయం చేయకపోతే తెదేపాకు వ్యతిరేకంగా ఎన్నికల్లో పనిచేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. తమకు ఇద్దరు ఎమ్మెల్యేలు అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొడ్డు భాస్కరరామారావు మాట్లాడి న్యాయం జరిగేలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు గుణ్ణం చంద్రమౌళి, బోళ్ల కృష్ణమోహన్, రావిపాటి రామరాయచౌదరి, గారపాటి రాయుడు, బొడ్డు బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి వితరణ

ఐ.పోలవరం: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు రూ.10,116 విరాళంగా అందించారు. కాకినాడకు చెందిన కడలి భార్గవరాజేష్ ఈ విరాళాన్ని ఆలయ ఛైర్మన్ జంపన భీమరాజు, ఈవో సత్యనారాయణలకు మంగళవారం అందజేశారు. విరాళం ఇచ్చిన దాతను ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివారి చిత్రపటం అందించారు.

అలరించిన అన్నమయ్య పదనర్తనం



అన్నమయ్య కీర్తనలకు నృత్యం చేస్తున్న చిన్నారులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: పదకవితా పితామహుడు అన్నమయ్య రచించిన కీర్తనలకు చిన్నారులు చేసిన అభినయం అబ్బుర పరచింది. నృత్యాంజలి కళానిలయానికి చెందిన నృత్య కళాశాల 30వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం సూర్యకళా మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య పదనర్తనం పేరిట నృత్య కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హజరైన శ్రీకృష్ణానందస్వామి, పడాల సూర్యప్రకాష్, నటరాజ రామకృష్ణలు మాట్లాడుతూ నృత్యాంజలి నాట్యానికి చేస్తున్న కృషిని, కళాసేవను కొనియాడారు. ఈ సందర్భంగా అన్నమాచార్య కీర్తనలకు నృత్యాంజలి విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాభినయాలు ఆహూతులను అలరింపజేశాయి.

'కాపులకు బీసీ రిజర్వేషన్లు తగదు'

కాకినాడ నగరం: కాపులకు బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించటం సరికాదని బీసీ సంఘనేత పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రామారావుపేట కార్యాలయంలో మంగళవారం జిల్లాకు చెందిన బీసీ సంఘాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం బీసీ భావితరాలను దెబ్బకొట్టేవిధంగా ఉందన్నారు.

స్నానానికి దిగిన వ్యక్తి గోదావరిలో గల్లంతు



గల్లంతైన గుంజే ఉపేంద్ర (పాతచిత్రం)

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వరుస సెలవుల కారణంగా హైదరాబాదు నుంచి తన స్వగ్రామం వచ్చి అక్కడి నుంచి స్నేహితుడితో కలిసి గోదావరిలో స్నానికని వచ్చిన ఒక వ్యక్తి నదీ ప్రవాహంలో కొట్టుకుపోయి గల్లంతైన సంఘటన ఆత్రేయపురం మండలం పిచ్చుకలంక వద్ద మంగళవారం సాయంత్రం జరిగింది. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగుడేనికి చెందిన గుంజే ఉపేంద్ర(25) హైదరాబాదులోని ఓ ప్రైవేటు విద్యాసంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. అయితే వరుసగా వచ్చిన సెలవులతో తాడేపల్లిగుడెం వచ్చాడు. మంగళవారం సాయంత్రం అతని స్నేహితుడు అచ్యుత్‌కుమార్‌తో కలిసి పిచ్చుకలంక వద్ద అన్నపూర్ణావిశ్వేశ్వరస్వామివారి ఆలయం వద్ద ఉన్న రేవులో గోదావరి నదిలో స్నానానికి దిగారు. అయితే నది ప్రవాహం ఎక్కువగా ఉండటంతో నీటి ఉద్ధృతికి ఇద్దరూ కొట్టుకుపోగా అచ్యుత్‌కుమార్ ఈదుకుంటూ క్షేమంగా బయటపడ్డాడు. ఉపేంద్ర ఆచూకీ మాత్రం లభించలేదు. దాంతో సంఘటన ప్రాంతానికి ఎస్.ఐ జేమ్స్ ఆధ్వర్యంలో సిబ్బంది చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన ఉపేంద్ర కోసం ప్రమాద స్థలానికి వచ్చి అతని కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు చూపరులను కంటతడిపెట్టించింది.

తరచూ ప్రమాదాలు జరుగుతున్నా....

ఈ ప్రదేశంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే పలువురు నీటిలోకి స్నానానికి దిగి గల్లంతయ్యారు. ఈ ప్రాంతం మృత్యుకుహరంగా మారింది. అయినా ఇక్కడి నదిలోకి ఎవరూ వెళ్లకుండా తీసుకున్న చర్యలు శూన్యం. తాత్కాలికంగా ముళ్ల కంచెలు వేసి చేతులు దులుపుకున్నారు. అయితే ఇక్కడ రొయ్య సీడ్ అక్రమ వేట కోసం కొందరు వాటిని తొలగించారు. తమ రాకపోకలకు అడ్డంగా ఉన్న ముళ్ల కంచెను ఎప్పటికప్పుడు తొలగించేస్తున్నారు. దాంతో ఇటుగా ప్రయాణించేవారు నదీ అందాలను చూసి స్నానాలకు దిగి ప్రమాదాలకు గురవుతున్నారని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇక్కడ నదిలోకి ఎవరూ దిగకుండా చూడటంతోపాటు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన**, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** వ్యాపారాభివృద్ధికి శ్రీ మహావిష్ణువును ఎలా పూజించాలి?, ఇంట్లో దైవశక్తి పెరిగి శుభాలు జరగడానికి పాటించాల్సిన నియమాలు?, 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా:** బృందావనం (రాజేంద్రప్రసాద్, రమ్యకృష్ణ).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** మసాలా వంటలు 'చికెన్ పన్నీర్ కర్రీ', 'ప్రాన్స్-65', కారం కారంగా 'పెప్పర్‌ఫిష్', చెఫ్స్ స్పెషల్ 'రాజస్థానిమటన్‌కర్రీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **ఎక్స్‌ట్రా జబర్దస్త్** (రిపీట్), 05-30: **ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం** (రిపీట్), 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్).

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **ఢీ 10:** సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 నా షో నా ఇష్టం
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, సా. 4:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం:
6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొరకని దొంగ (కృష్ణ, రజని), 10-00: మార్నింగ్ షో: ఏది నిజం? (నాగభూషణం. జానకి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వీడెవడండీ బాబు! (మోహన్‌బాబు శిల్పాశెట్టి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దెయ్యాలమేడ (కార్తీక్, అంబిక), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శభాష్ సూరి (ఎన్టీఆర్, కృష్ణకుమారి), 10-00 సెకండ్ షో: దొంగ కోళ్ళు (రాజేంద్రప్రసాద్, సుమలత).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - మష్రూమ్ మసాలా గారెలు, జొన్న గోంగూర పులిహోర, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – మిల్లెట్ సాసేజ్ బ్రాత్, లీఫీ అండ్ వెజ్జి రెడ్ రైస్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు –** హెల్తీ పౌడర్ విత్ బనానా, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ –** మ్యాంగో సలాడ్, **ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్** - పెసర కట్టు, బెండకాయ వేపుడు, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** - గోవన్ సోరక్ కర్రీ - గోవన్ క్యూసైన్, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ –** మాక్రోనీ చీజ్ బాల్స్, **మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్** - ఫిష్ కలీయ, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ఫ్రైడ్ బట్టర్ చికెన్, **మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వేర్స్ స్పెషల్) –** మస్టర్డ్ చికెన్ స్క్వేర్స్, మమోడీప్ మస్టర్డ్ వెజిటబుల్స్, **మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - తోటకూర గారెలు, **మ.1.45: ట్రెండీ ట్రీట్స్, మ.2.30: చోటా చెఫ్ –** స్ప్రింగ్ ఆనియన్ స్వీట్ కార్న్ పిజ్జా, **సా.5.15: స్నాక్స్ –** వంకాయ పకోడీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ **విఘ్నేశ్వర స్వామి ఆలయం, చోడవరం, విశాఖ జిల్లా,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ సరస్వతి ఆలయం, అనంత సాగరం, మెదక్ జిల్లా, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 16-08-2017

SVBC

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 కృష్ణ.. ముకుంద.. మురారి, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 కృష్ణ వందే జగద్గురుమ్ - శ్రీమైలవరపు శ్రీనివాసరావు (రిపీట్) 02-30 రా..రా..కృష్ణయ్య (రిపీట్) 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 శ్రీకృష్ణలీలామృతం - డాక్యుమెంటరీ (రిపీట్) 05-00 గోపాలుడే.. గోవిందుడు (రిపీట్) + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ క్షేత్రదర్శిని, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV

ఉదయం: 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 మధురాభిషేకం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 జన్మాష్టమి వైభవం, 09-00 భజరే నందబాలం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

Zee తెలుగు

ఉదయం: 07-30 గోపురం, 08-00 సినిమా: తులసి, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: లౌక్యం.

maa

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: దొంగాట, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: జ్యోతి లక్ష్మీ, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI

ఉదయం: 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **స్నేహమంటే ఇదేరా,** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **ఒక్కడు,** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: **కృష్ణగాడి వీర ప్రేమ గాథ.**

HBO

ఉదయం: 06-00 బిఫోర్ సన్‌సెట్, 07-30 టీవీ స్పెషల్ : ద గాడ్ ఫాదర్, 07-45 టీవీ స్పెషల్: బ్లాక్ మాస్, 07-59 ఐరన్ మ్యాన్, 10-06 ఏజెంట్ కోడి బ్యాంక్స్ 2 : డెస్టినేషన్ లండన్, 11-55 అర్గో, **మధ్యాహ్నం:** 01-59 ఎస్కేప్ టు విక్టరి, **సాయంత్రం:** 04-04 గెట్ స్మార్ట్, 06-00 ద అకౌంటెంట్, **రాత్రి:** 08-00 ద డార్క్ నైట్ రైజెస్, 11-07 డీప్ బ్లూ సీ.

చెరకులో కలుపు నివారణ

మెట్ట ప్రాంతాల్లో వర్షాధారంగా రైతులు చెరకు సాగు చేస్తున్నారు. సాధారణంగా జూన్, జులై నెలల్లో వర్షాధారంగా సాగు చేస్తుంటారు. సరైన వర్షలు లేకపోవడంతో ఆగస్టు నెలలో కూడా నాటుతున్నారు. వర్షాధారంగా నాటే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.భరతలక్ష్మి వివరించారు.

చెరకులో కలుపు సమస్య ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం నాట్లు వేస్తున్న రైతులు 87ఎ298, 93ఎ145, 97ఎ85, 20001ఎ63, 83ఎ30, కోటి8201, 2000ఎ56 ,2000ఎ225 రకాలు నాటుకోవాలి. ఎకరాకు 20వేల మూడు కళ్ల ముచ్చెలు నాటాలి. ముదురు గెడల నుంచి విత్తనాన్ని సేకరించాలి. ముచ్చెలను పదిశాతం సున్నపు నీటిలో గంట సేపు నానబెట్టి నాటుకుంటే మొలకశాతం పెరుగుతుంది. నాటిన మూడు రోజులలోపు ఎకరాకు రెండు కిలోలు అట్రజిన్ లేదా మెట్రిబ్యుజిన్ 600 గ్రాములు 200 లీటర్లు నీటిలో కలిపి పిచికారి చెయ్యాలి. 1.25 టన్నుల చెరకు చెత్తను వరుసల మధ్య పల్చగా కప్పాలి. దీనివల్ల తేమ ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. కలుపు ఉద్ధృతి తగ్గుతుంది. పీక పురుగును చాలా వరకు నివారించవచ్చు. ఇప్పటికే నాట్లు వేసిన తోటల్లో కలుపు సమస్య మొదలైంది. నివారణకు మెట్రిబ్యుజిన్ 400 గ్రా., 2,4-డి సోడియం సాల్టు 800 గ్రాములు, 200 లీటర్లు నీటిలో కలిపి చెరకు నాటిన 45 రోజులలోపు వరుసల మధ్య పిచికారి చెయ్యాలి.



కలుపు మందు చల్లుతున్న రైతు

కలుపు మందులతో- జాగ్రత్తలు: కలుపు మందులను సిఫారసు మేరకు మాత్రమే వాడాలి. లేకపోతే పంట దెబ్బతినే ప్రమాదం ఉంది. కలుపు మందులు పిచికారి చేసే సమయంలో భూమిలో తగినంత తేమ ఉండాలి. ఎరువులతో కలిపి వాడకూడదు. సిఫారసు లేనిదే 2, 3 మందులు కలిపి పిచికారి చెయ్యకూడదు.

– న్యూస్‌టుడే, అనకాపల్లి

తమలపాకు సాగుకు మేలైన రకాలు

తమలపాకు సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు అవలంబించడం ద్వారా ఆశించిన దిగుబడులు పొందవచ్చని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. తమలపాకులను తీగ కత్తిరింపుల ద్వారా ప్రవర్ధనం చేస్తారు. వీటిలో తెల్లాకు(కపూరి రకం), బంగ్లా, కారపు ఆకు, దేశవాళీ, మిఠాపాన్ రకాలున్నాయి.

తెల్లాకు రకం: ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువగా పండిస్తున్నారు. ఆకులు అధికంగా వస్తాయి. పలుచగా, లేతాకుపచ్చ రంగులో ఆకులు అండాకారంలో ఉంటాయి. సువాసన కలిగి నోట్లో వేసుకోగానే కరిగిపోయినట్లు అనిపిస్తాయి. బూజు తెగుళ్లను తట్టుకుంటాయి. ఎండు, కుళ్లు తెగుళ్లను, నీటి ఎద్దడిని తట్టుకోలేవు. చల్లని వాతావరణంలో ఈ తోటలు పెరగవు.

కారపాకు: ఇందులో చిట్టికమ్మరి, గుడ్డుకమ్మరి, వేంపల్లి కారపాకు తదితర రాకాలున్నాయి. చిత్తూరు, అనంతపురం, కడప జిల్లాలో వీటిని పండిస్తున్నారు. వీటి ఆకులు మందంగా ముదురాకుపచ్చ రంగులో హృదయాకారంలో ఉంటాయి. ఈ రకాలకు కవటలు తక్కువగా వస్తాయి. వీటి తీగలు కూడా కొంచెం ఎరుపు రంగులో ఉంటాయి. ఆకుల రసంలో ఎక్కువగా యూజినాల్ ఉంటుంది. అందువల్ల ఆకులు కారంగా, ఘాటుగా, లవంగాల రుచిని కలిగి ఉంటాయి. ఇది తెల్లాకు రకం కంటే తక్కువ దిగుబడినిస్తాయి. ఈ తోటలను ఐదు నుంచి 10 సంవత్సరాల వరకు ఉంచుతారు. కొన్ని రకాల తెగుళ్లను తట్టుకుంటాయి.

బంగ్లా రకం: ఈ రకాన్ని ఎక్కువగా పశ్చిమబంగ, ఒడిశా, మధ్యప్రదేశ్‌ల్లో కృత్రిమంగా నిర్మించిన పందిళ్లపై పెంచుతున్నారు. వీటి ఆకులు కూడా లేతాకుపచ్చ రంగులో పెద్దవిగా, మందగా హృదయాకారంలో ఉంటాయి. వీటి ఆకుల్లోని రసంలో యూజినల్ తక్కువగా ఉంటుంది. కారం తక్కువగా ఉంటుంది. నీటి ఎద్దడిని తట్టుకుంటాయి. ఈ తోటలను ఎక్కువ సంవత్సరాలు పెంచవచ్చు. ఇవి కొన్ని తెగుళ్లను తట్టుకుంటాయి.

దేశవాళి రకం: ఈ రకాన్ని బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఎక్కువగా పండిస్తున్నారు. ఆకులు పెద్దవిగా అండాకారంలో ఉండి ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. వీటి తీగలు కొంచెం ఎరుపు రంగులో ఉంటాయి. ఆకుల్లోని రసంలో కొద్దిగా అనిటోల్ ఉంటుంది. అందువల్ల రుచిగా ఉంటుంది. దిగుబడి మధ్యస్తంగా ఉంటుంది.

మిఠాపాన్: పశ్చిమబంగలోని మిద్నపూర్ జిల్లాలో మాత్రమే ఈ రకాన్ని పండిస్తున్నారు. అన్ని రకాల కంటే ఈ ఆకులకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఆకుల్లోని రసంలో అనిటోల్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల తియ్యగా, రుచిగా ఉంటాయి. ఆకులు, పెద్దవిగా, ముదురు ఆకులు ఆకుపచ్చ రంగులో ఉండి అక్కడక్కడా పసుపు పచ్చని మచ్చలు కలిగి హృదయాకారంలో ఉంటాయి. తెగుళ్ల ఎక్కువగా ఆశిస్తుంటాయి. కనుక జాగ్రత్తగా పెంచాలి.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరి జిల్లా)

లారీ ఢీకొని ఇద్దరి దుర్మరణం




కర్రి ఈశ్వరరావు, కర్రి దుర్గారావు (పాతచిత్రాలు)

కాకినాడ గ్రామీణం(సర్పవరంజంక్షన్), న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణంలోని పాముగుంట జంక్షన్ ఏడీబీ రహదారిపై మంగళవారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. మరో మహిళ తీవ్రంగా గాయపడింది. కాకినాడ గ్రామీణ సీఐ వి.పవన్‌కిషోర్ తెలిపిన వివరాలు.. కాకినాడ గ్రామీణ మండలంలోని పోలవరం ప్రాంతానికి చెందిన కర్రి దుర్గారావు (27) తన ద్విచక్రవాహనంపై వరుసకు చిన్నాన్న అయిన కర్రి ఈశ్వరరావు (32), అతని భార్య కృపతో కలిసి కాకినాడకు బయలుదేరారు. మార్గం మధ్యలో పెనుమర్తి గ్రామం పాముగుంట జంక్షన్ ఏడీబీ రహదారిపైకి వచ్చేసరికి సూర్యారావుపేట నుంచి వేగంగా వచ్చిన లారీ బైక్‌ను ఢీకొంది. దుర్ఘటనలో దుర్గారావు, ఈశ్వరరావు అక్కడికక్కడే మృతిచెందగా, ఈశ్వరరావు భార్య కృపకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే చికిత్స నిమిత్తం కాకినాడ ఆసుపత్రికి తరలించారు.

తమ్మవరం పంచాయతీ పోలవరం ప్రాంతానికి చెందిన కర్రి ఈశ్వరరావు చిన్న పాకలో చర్చిని నిర్వహించేవారు. ఇతనికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. మంగళవారం ఉదయం కాకినాడలో ప్రార్థనల నిమిత్తం భార్యతో కలిసి వెళుతూ మృత్యువాతపడ్డాడు. ఇక కర్రి దుర్గారావు క్రేన్ ఆపరేటర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇతనికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఇంటి పనులు జరుగుతుండగా వాటికి అవసరమైన సామాన్లు తీసుకు రావడానికి బయలు దేరి మధ్యలో మృతిచెందాడు. విషయం తెలుసుకుని కర్రి దుర్గారావు భార్య రత్నం కన్నీరుమున్నీరైంది.

మృతదేహాలతో ఆందోళన

మత్స్యకార వర్గానికి చెందిన ఇద్దరు రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలుసుకున్న తమ్మవరం సర్పంచు కాదా సత్యనారాయణ, సూర్యారావుపేట సర్పంచు యజ్జల బాబ్జీ, పరిసర ప్రాంత గ్రామాల్లోని మత్స్యకారులు, నాయకులు పెద్ద ఎత్తున ప్రమాద స్థలానికి చేరుకున్నారు. నిర్లక్ష్యంగా లారీ నడిపి ఇద్దరు వ్యక్తులు చనిపోవడానికి కారణమైన లారీ యజమాని నష్టపరిహారం చెల్లించాలని మృతదేహాలను తరలించకుండా ఏడీబీ రహదారిపై ఆందోళన నిర్వహించారు. సీఐ పవన్‌కిషోర్ వచ్చి మత్స్యకారులను శాంతింపజేసి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో సాయంత్రం 4 గంటలకు మృతదేహాలను కాకినాడ ఆసుపత్రికి తరలించారు. అనంతరం చర్చలు జరిపారు. మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు చొప్పున నష్టపరిహారం ఇచ్చేందుకు లారీ యజమాని అంగీకరించారు.

వైకాపాలో వర్గ పోరు

(మొదటి పేజీ తరువాయి) సృష్టించడం చర్చనీయాంశంగా మారింది. నగరంలో పార్టీలోని మూడు వర్గాల మధ్య సీట్ల సర్దుబాటు వ్యవహారం గత రెండు రోజులుగా నేతలకు తలనొప్పిగా తయారైంది. ఈ నేపథ్యంలో వైకాపా నేతలు రాత్రి 10 గంటల తరువాత అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. ఎన్నికలకు ముందే పార్టీ నేతలు వివాదాలకు దిగడం ఆ పార్టీ నేతలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ప్రధానంగా 1, 10, 16 డివిజన్లకు సంబంధించి అభ్యర్థుల ఖరారు విషయంలో వివాదాలు తీవ్రమయ్యాయి.. దీంతో బహిరంగంగా అభ్యర్థుల వివరాలు ప్రకటిస్తే గొడవలను అదుపు చేయలేమని భావించిన నేతలు గోప్యంగా పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించిన బీ-ఫారాలను నేరుగా ఆయా డివిజన్లలో నామినేషన్లు వేసిన చోట రిటర్నింగ్ అధికారికి పంపించే ఏర్పాట్లు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు నగరపాలక సంస్థ అధికారులతో సంప్రదింపులు కూడా చేశారు. ఈ క్రమంలోనే రాత్రి 10 గంటల తరువాత పోటీ చేసే అభ్యర్థుల వివరాలతో విజయసాయిరెడ్డి ఓ జాబితాను విడుదల చేశారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు బుధవారంతో ముగియనుంది. తెలుగుదేశం పార్టీలో పలు డివిజన్లలో నామినేషన్లు దాఖలు చేసిన రెబల్స్‌ను బుజ్జగించి వారితో నామినేషన్లు ఉపసంహరింపజేసేలా చేయడంలో నేతలు సఫలీకృతులవుతున్నారు. డివిజన్ల వారీగా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసిన తెదేపా వీటి ద్వారానే ఈ తంతును పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే 29 డివిజన్లలో నామినేషన్ల ఉపసంహరణకు పలువురు సానుకూలంగా స్పందించినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. మరో వైపు అభ్యర్థిత్వాలను ఖరారు చేయని అయిదు డివిజన్లపై నేతలు చర్చలు ముమ్మరం చేశారు. వీటిలో 21, 13, 50 డివిజన్లకు మంగళవారం అభ్యర్థులను ఖరారు చేశామని, మిగిలిన 40, 49 డివిజన్లపై బుధవారం తుది నిర్ణయం తీసుకుంటామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కళా వెంకట్రావ్ తెలిపారు. ఇలా ఉండగా భాజపా అభ్యర్థులు మంగళవారం ప్రచారాన్ని ప్రారంభించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు బుధవారంతో ముగుస్తుంది. దీంతో అన్ని పార్టీల్లో ప్రచార పర్వం వేగం పుంజుకోనుంది.

జలసిరితో ప్రగతి పరుగు

(మొదటి పేజీ తరువాయి) రాజకీయ స్వార్థంతో అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నించారని విమర్శించారు. భూసేకరణలో 90 శాతం మంది రైతులు సహకరించారని, మరో 10 శాతం మందిని కొందరు రెచ్చగొట్టి న్యాయస్థానాన్ని ఆశ్రయించేలా చేశారన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా వాటిని అధిగమించి ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. ఈ పథకం నిర్మాణం విషయంలో అధికారులు, గుత్తేదారులు బృంద స్ఫూర్తితో వ్యవహరించి నిర్దేశించిన లక్ష్యం నాటికి పూర్తి చేశారని సీఎం అభినందించారు. బీహెచ్‌ఈఎల్ సకాలంలో మోటార్లను అందజేయలేదని, దీంతో తాత్కాలికంగా వేరే ప్రాంతం నుంచి రెండు మోటార్లను తెచ్చి ఇక్కడ అమర్చినట్లు తెలిపారు. మోటార్లు ఎక్కువైన వినియోగించే విధంగా ఏర్పాట్లు చేస్తామని, మెట్ట లిఫ్ట్ ఇరిగేషన్‌ను కూడా అందుబాటులోకి తెస్తామని చంద్రబాబు వెల్లడించారు. ఈ పథకం రెండు దశలు పూర్తి చేసి పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా శ్రీకాకుళం వరకు నీటిని తీసుకెళ్తామన్నారు.

పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం తన జీవిత కల అంటూ దీనిని పూర్తి చేస్తేనే ఆత్మ సంతృప్తి ఉంటుందన్నారు. 2018 నాటికి ఎట్టి పరిస్థితుల్లో కాఫర్ డామ్ నిర్మాణాన్ని పూర్తి చేసి గ్రావిటీపై నీటిని విడుదల చేస్తామని పునరుద్ఘాటించారు. పునరావాసం, భూసేకరణకు సుమారు రూ.36 వేల కోట్లు మేర అవసరమంటూ కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో జలవనరుల శాఖతో పాటు, సిమెంటు రోడ్ల నిర్మాణం, భూగర్భ జలాల పరిరక్షణ, బహిరంగ మల విసర్జన లేని గ్రామాలు తదితర కార్యక్రమాలు వేగంతంగా సాగుతున్నాయని తెలిపారు. తర శాఖల్లోనూ భవిష్యత్తులో ఇదే జోరును కొనసాగిస్తామన్నారు.

నేలకోట పర్యటన రద్దు

పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ప్రారంభ కార్యక్రమం మంగళవారం రెండు మోటార్ల స్విచ్ ఆన్‌కే పరిమితమైంది. ప్రెజర్‌మెయిన్ గొట్టాల అతుకులు (వెల్డింగ్ పనులు) పూర్తికాక పోవడంతో గోదావరి జలాలు వాటిలోకి వెళ్లకుండా అధికారులు చర్యలు చేపట్టారు. మోటార్లను సీఎం ప్రారంభించిన వెంటనే నీరు రెండు మీటర్ల వ్యాసంతో అమర్చిన గొట్టాల గుండా సమీపంలో ఏర్పాటు చేసిన మ్యానిఫోల్డ్ వద్దకు వెళ్లి ఆగిపోయాయి. పోలవరం ఎడమ ప్రధాన కాలువలో నీరు ఎత్తిపోసే అవకాశం లేకపోవడంతో చివరి క్షణంలో నేలకోట పర్యటనను రద్దు చేశారు. బుధవారం సాయంత్రానికి గొట్టాల పనులను పూర్తి చేసి 700 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తామని ఎల్ఎండ్‌టీ ఎస్ఈ సుగుణాకరరావు 'ఈనాడు'కు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎంపీ మాగంటి మురళీమోహన్, జలవనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఈఎన్‌సీ వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ విజయ్‌రామరాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంతకు ముందు తిరుపతి నుంచి ప్రత్యేక విమానంలో మధురపూడి విమానాశ్రయానికి చేరుకున్న చంద్రబాబుకు కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఎంపీ మురళీమోహన్ తదితరులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సీతానగరం వచ్చిన సీఎం రోడ్డు మార్గంలో పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం వద్దకు చేరుకున్నారు.

జగ్గంపేటకు వరాల జల్లు

జగ్గంపేట నియోజకవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వరాల జల్లు కురిపించారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని మంగళవారం ప్రారంభించిన అనంతరం జగ్గంపేటలో నిర్వహించిన సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నియోజకవర్గంలో ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన చంద్రబాబు మాట్లాడుతూ అడిగినవన్నీ చేస్తానని హామీ ఇచ్చారు. జగ్గంపేట పరిధిలో 10 గ్రామాల రైతులకు ఏలేరు కుడి కాలువ ద్వారా సాగునీటిని అందించేందుకు రూ.26 కోట్లతో పనులు చేపట్టాలని జ్యోతుల నెహ్రూ కోరగా తక్షణం నిధులు మంజూరు చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కూడా నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. జగ్గంపేటలో సుమారు రెండు వేల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు లేక ఇబ్బందులు పడుతుండడంపై తగిన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. పుష్కర ఎత్తిపోతల పథకానికి సంబంధించి మరమ్మతులు చేయించి చివరి ఆయకట్టు రైతుకు కూడా సాగునీటిని అందిస్తామన్నారు. జగ్గంపేటలో డ్రైనేజీ, సిమెంటు రోడ్ల నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కిర్లంపూడిలో డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరగా రాష్ట్రంలో కొత్తగా వీటిని ఏర్పాటు చేస్తే తొలుత కిర్లంపూడిలోనే ప్రారంభిస్తామని చంద్రబాబు తెలిపారు.

అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదు: ఎమ్మెల్యే రాజేశ్వరి

రంపచోడవరం, న్యూస్‌టుడే: ప్రొటోకాల్ ప్రకారం స్వాతంత్ర్య దినోత్సవం రోజున తనకు జాతీయ జెండా ఆవిష్కరించే అవకాశం ఇవ్వకుండా అవమానించారని రంపచోడవరం ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన మహిళను కావడంతోనే అధికారులు ఇలా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించేందుకు తనను పిలిచారని, తీరా వెళ్తే అధికారులే జెండాను ఆవిష్కరించారని అన్నారు. దీనికి నిరసనగా కార్యక్రమం మధ్యలోనే ఎమ్మెల్యే బయటకు వెళ్లిపోయి క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కొంతమంది అధికారులు మూడేళ్లగా అవమానిస్తున్నారని ఆరోపించారు. గతంలో గంధం చంద్రుడు పీవోగా ఉన్నప్పుడు ప్రొటోకాల్ ప్రకారం తనతో జాతీయ జెండాను ఆవిష్కరింపచేయలేదని శాసనసభ హక్కుల కమిటీకి ఫిర్యాదు చేయగా అప్పట్లో డీడీ మణికుమార్‌పై చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే వివరించారు. దీనిపై శాసనసభాపతికి, శాసనసభ హక్కుల కమిటీకి ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే రాజేశ్వరి తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి) మంత్రి జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాజ్యాన్ని సాధించుకోవడానికి చేసిన ప్రతి ఉద్యమ ఘట్టంలో గోదావరి తీరం కీలక పాత్ర పోషించిందని తెలిపారు. నాటి చైతన్యం, స్ఫూర్తి, త్యాగం, పోరాట పటిమ, సామాజిక జీవన విధానాలను ఆదర్శంగా తీసుకుని జాతీయ భావాలను నేటితరం పెంపొందించుకోవాలని సూచించారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

జిల్లాలో వ్యవసాయం, అనుబంధ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. గత రబీలో 11.66 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తిని సాధించి రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. ఈ ఏడాది రైతులకు రూ.4,250 కోట్లు రుణాలు కల్పించాలని లక్ష్యంగా చేసుకోగా ఇప్పటి వరకు రూ.3,884 కోట్లు అందించామని చెప్పారు. కౌలు రైతులకు రూ.119 కోట్ల మేరకు రుణాలు కల్పించాలని నిర్ణయించగా ఇప్పటి వరకు రూ.66 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. రైతు రథం పథకం ద్వారా రూ.14 కోట్ల విలువైన 680 ట్రాక్టర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఆత్మ పథకం కింద రూ.5.58 కోట్లతో 86,808 మంది రైతులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉద్యాన పంటలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రూ.43 లక్షలతో 677 హెక్టార్లలో సమగ్ర సస్యరక్షణ ప్రణాళిక అమలు చేస్తున్నట్లు వివరించారు.

మహిళాభ్యుదయానికి కృషి

జిల్లాలో మహిళా అభ్యుదయానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని కళా వెంకట్రావు తెలిపారు. ఈ ఏడాది రూ.1,274 కోట్లు బ్యాంకుల ద్వారా రుణాలు కల్పించాలని లక్ష్యంగా చేసుకుని ఇప్పటి వరకూ రూ.177 కోట్లు పంపిణీ చేశామన్నారు. స్త్రీనిధి బ్యాంకు ద్వారా రూ.25.22 కోట్లు రుణాలుగా మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. 88,729 డ్వాక్రా సంఘాలకు పెట్టుబడి నిధి కింద రూ.516 కోట్లు జమ చేశామన్నారు. మెప్మా ద్వారా 9,912 సంఘాలకు ఈ ఏడాది రూ.186 కోట్ల మేరకు రుణాలు మంజూరు చేయాలని లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటి వరకు రూ.29 కోట్లు ఇచ్చామన్నారు.

39 వేల మందికి గృహాలు

జిల్లాలో 2017-18, 2018-19 సంవత్సరాలకు పేదలకు ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం ద్వారా 39 వేల ఇళ్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. 2016-17లో 23,897 ఇళ్లు మంజూరు చేయగా, 8 వేల ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఎన్టీఆర్ నగర్ పథకాల కింద పట్టణాల్లో రూ.1,160 కోట్లతో 19,242 శాశ్వత గృహాలు మంజూరు చేసినట్లు తెలిపారు.

అయిదు లక్షల మందికి ఉపాధి

జిల్లాలో అయిదు లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు కళా వెంకట్రావు తెలిపారు. సంక్షేమ శాఖల ద్వారా ఎస్సీ, బీసీ, కాపు, మైనారిటీలకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పార్లమెంటు సభ్యుల నిధులతో 508 పనులను రూ.20.80 కోట్లతో చేపట్టామన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.16.12 కోట్లు రాయితీ కింద కల్పించినట్లు తెలిపారు. దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన ద్వారా ఏజెన్సీలో విద్యుత్తు సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.

అనంతరం దేశభక్తిని పెంపొందించేలా విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వివిధ శాఖలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తూ శకటాలను ప్రదర్శించాయి. స్వాతంత్ర్య సమరయోధుడు చోడిపల్లి హనుమంతరావును మంత్రి కళా వెంకట్రావు, కలెక్టర్ కార్తికేయ మిశ్రా సత్కరించారు. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి మంత్రి ప్రశంసాపత్రాలు అందజేశారు. వివిధ శాఖల ద్వారా సమకూర్చిన ఉపకరణాలు, రుణాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, ఎస్పీ విశాల్‌గున్ని, సంయుక్త కలెక్టర్ మల్లికార్జున, ఏపీఎస్పీ మూడో పటాలం కమాండెంట్ జె.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హాయ్! బుజ్జీ!!

ఏదీ అంతిమ విజయం కాదు, తదుపరి ఆశయం, లక్ష్యం ఎప్పుడూ ఉండాలి, వాటి సాధన కోసమే కష్టించాలి

– అబ్రహం లింకన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pure = శుద్ధమైన
- మక్కువ = ఇష్టం

ఒకే ప్రశ్న

'ఫాదర్ ఆఫ్ ఆయుర్వేద' అని ఎవరిని అంటారు?



ష్‌ష్‌ష్... సీల్స్ గుర్తుపట్టేస్తాయ్!

'చిన్నీ...' అంటూ అమ్మ మనల్ని పిలిచిందనుకోండి. అది అమ్మ గొంతని మనకు అర్థమైపోతుంది. అలానే మన బంధువులు, చుట్టుపక్కల వారు ఎవరు మాట్లాడినా ఆ గొంతు ఎవరిదో మనం గుర్తుపట్టేస్తాం. ఇది మన మనుషులకు మాత్రమే తెలిసిన విద్య అనుకుంటే పప్పులో కాలేసినట్లేనండోయ్. ఎందుకంటే ఈ పనిని ఓ రకం సీల్‌లు కూడా అవలీలగా చేసేస్తాయట. ఈ మధ్యే పరిశోధనల్లో ఈ గమ్మత్తైన సంగతి తెలిసింది.

❖ సముద్రాల్లో జీవించే సీల్ జలచరాలు తెలుసుగా? వాటిల్లో ఎలిఫెంట్ సీళ్లు అని ఓ రకానివి ఉన్నాయి. వీటిలో మగవాటి ముఖానికి ఏనుగు తొండంలాంటి చిన్న నిర్మాణం ఉండటంతోనే వీటికా పేరు.

❖ సముద్ర తీరాల్లో ఇవి వందల సంఖ్యలో మందలుగా జీవిస్తుంటాయి.

❖ మనం మన చుట్టుపక్కల వారితో ఎలాగైతే కలసిమెలసి ఉంటామో అలాగే ఒకే మందలో ఉన్నవన్నీ ఎంతో కలుపుగోలుగా ఉంటాయి.

❖ ఇంకా విచిత్రం ఏమిటంటే ఒక దాని గొంతును మరొకటి చక్కగా గుర్తుపట్టేస్తుంది. వచ్చిన శబ్దాన్ని బట్టి అది ఏ సీల్ చేసిన శబ్దమో కూడా మిగిలిన వాటికి తెలిసిపోతుందట. ఆ ధ్వనిని బట్టి అది ఏం చెప్పాలనుకుంటుందో కూడా అర్థం చేసుకుంటుందట.

❖ ఇక పిల్ల సీళ్లు కూడా వీటి శబ్దాల్ని అనుకరిస్తూ ఒక్కో భావానికీ ఒక్కో రకం శబ్దం చేయటం నేర్చేసుకుంటాయి.

❖ శాస్త్రవేత్తలు ఇవి చేసే ధ్వనులు, వాటికి పక్కవి ఎలా ప్రతిస్పందిస్తున్నాయనే విషయాల్ని రికార్డు చేశారు. దానిపై బోలెడు పరిశోధనలు చేసేసి ఈ చిత్రమైన విషయాల్ని బయటపెట్టారు.

మీకు తెలుసా?

- సీళ్లన్నింటిలో ఎలిఫెంట్ సీళ్లే పెద్దవి. వీటిలో సదరన్, నార్త్రన్ సీళ్లని మళ్లీ రెండు రకాలు.
- ఇవి మగవి 20 అడుగుల వరకు పొడవు, నాలుగు వేల కేజీలకుపైగా బరువు పెరుగుతాయి. అంటే మనిషికంటే చాలా పెద్దవన్నమాట.
- 20 ఏళ్లకు పైగా బతుకుతాయివి.
- మందకి కొన్ని మగ సీళ్లు నాయకత్వం వహిస్తాయి.
- వీటి జత సీళ్ల కోసం మగవాటి మధ్యలో పెద్ద యుద్ధాలే జరుగుతాయి.

నవ్వుల జల్లులు!

తండ్రి: ఎప్పుడూ నిద్రేమిట్రా నీకు?
రవి: మీరే కదా నాన్నా! కలలు కనాలి, వాటిని సాధించాలని చెప్పారు!

- వాడపర్తి నవచరణ రాయుడు, గొల్లలవలస

తండ్రి: వాసూ! ప్రోగ్రెస్ కార్డు నాకు చూపించలేదేం?
వాసు: ఆందోళన కలిగించే విషయాలేమీ మీకు తెలియనివ్వకూడదని డాక్టరుగారు అమ్మకు చెబుతుంటే విన్నా డాడీ!

- పి.వి. రమణకుమార్, చిలకలూరిపేట

గణ గణ గణ

ఏంటీ గంట మోత అనకండేం. ఎందుకంటే ఈ గంటకీ మోత మోగేటంత చరిత్ర ఉందండోయ్! అదేంటో తెలుసుకోవాలంటే తెచ్చేసుకోండి..



గబగబా అనండి!

- SANJEEV'S SIXTH SHEEP IS SICK
- DOUBLE BUBBLE GUM, BUBBLES DOUBLE.

చిలిపి ప్రశ్న

వినయ్ టూవీలర్‌లో పెట్రోల్ లేకపోయినా వేగంగా వెళుతున్నాడెలా?

- సీహెచ్‌వీవీఎస్ మూర్తి, పాల్వంచ

భాషకూ సంగీతానికీ సంబంధం ఉందా?



ప్రశ్న: **మనం మాట్లాడే భాషకు, సంగీతానికి ఏదైనా సంబంధం ఉందా?**

- కె. లావణ్య, కూచిపూడి

ఎందుకు? ఏమిటి? ఎలా?

జవాబు: శాస్త్రజ్ఞుల్లో చాలా మంది భాషకు, సంగీతానికి అవినాభావ సంబంధం ఉందని నిర్ధారణకు వచ్చారు. మానవులకు సంగీతానికి స్వాభావికమైన అభినివేశం లేకపోతే వారు మాట్లాడే మాటల్లో శ్రావ్యత, స్వర మాధుర్యం ఉండేవి కావు. ఆ స్వర మాధుర్యమే లేకుంటే మాట్లాడే మాటలు రోబోల నుంచి వెలువడే మాటల్లా, కేవలం శబ్దాల్లా మాత్రమే ఉండేవి. అవి వారి మనోభావాలు, ఆవేశం, సంతోషం, దుఃఖాల్ని వ్యక్తీకరించ లేకపోయేవి.

మానవుల నోటి నుంచి వెలువడే ప్రతి మాటలో ఉదాత్తమైన ఉచ్చారణ, విరామం, స్వర స్థాయి, శ్రుతి ఉంటాయి. మాటలకు సంబంధించిన ఈ ధర్మాలన్నింటినీ కలిపి భాషా శాస్త్రవేత్తలు స్వర జ్ఞానం అంటారు. కాబట్టి మానవులు మాట్లాడే మాటలకు ఉండే ఈ స్వర జ్ఞానం సంగీతంలోని స్వరాలకు దగ్గరగా ఉంటుందని, దాంతో వారి మాటలు వారి మనసులోని భావాల్ని తెలుపుతూ లయబద్ధంగా ఉంటాయని శాస్త్రజ్ఞుల భావన. 'కొందరు మాట్లాడితే వీణ మీటినట్లుంటుంది' అనే వ్యక్తీకరణను మనం వింటుంటాం. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనంలో ప్రపంచంలోని ప్రతి సంస్కృతికి సంబంధించిన భాషను మాట్లాడే మాటల్లో సంగీతపు ఛాయలు లేకుండా లేవు.

- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్


సుడోకు


ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

	4	3	7		5			
		5	2		1		4	
	6	2			4	8		
						4	8	
	8			7			3	
	5	9						
		6	9			5	7	
	7		4		2	1		
			6		7	9	2	

మొత్తం ఎన్ని?

ఇక్కడున్న బొమ్మలో మొత్తం ఎన్ని చతురస్రాలు ఉన్నాయో లెక్కకట్టగలరా?





బొమ్మలో ఉన్నవే

బొమ్మలో W ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

W

జవాబులు: బొమ్మలో ఉన్నవే: Well. Wheel, Whale, Wolf, Web, Watermelon, Walrus, Wall **ఒకే ప్రశ్న:** ధన్వంతరి **చిలిపి ప్రశ్న:** టూవీలర్ అంటే సైకిల్ కాబట్టి! **మొత్తం ఎన్ని:** 16

సుడోకు:

1	4	3	7	8	5	6	9	2
8	9	5	2	6	1	3	4	7
7	6	2	3	9	4	8	5	1
6	3	7	1	2	9	4	8	5
4	8	1	5	7	6	2	3	9
2	5	9	8	4	3	7	1	6
3	2	6	9	1	8	5	7	4
9	7	8	4	5	2	1	6	3
5	1	4	6	3	7	9	2	8

జీజీహెచ్‌లో నేటి ఓపీ సేవలు

బాలాజీ చెరువు(కాకినాడ): కాకినాడ ప్రభుత్వ సామాన్యాసుపత్రి(జీజీహెచ్)లో బుధవారం అందుబాటులో ఉండనున్న ఓపీ సేవల వివరాలివి.

ఓపీ విభాగం	సేవలందించే రూం.నెం	ఓపీ విభాగం	సేవలందించే రూం.నెం
గుండె వ్యాధులు	3	చిన్నపిల్లలు	15
మెడికల్	4	చెవి, ముక్కు, గొంతు	16
యూరాలజీ	5	దంత సంబంధ సమస్యలు	17
ఛాతి, టీబీ	5ఎ	నేత్ర సంబంధ సమస్యలు	18
ఎముకలు	9	కేన్సర్	64
జనరల్ సర్జరీ	10	ఫిజియోథెరపీ	65
సైకియాట్రీ	10ఎ	నొప్పి నివారణ చికిత్స	66
గర్భిణులు	11ఎ	ఏఆర్‌టీ ప్రసూతి	67
స్త్రీ వ్యాధులు	11బి		
చర్మ, సుఖ వ్యాధులు	14		



నూతన షోరూంను సందర్శిస్తున్న మంత్రి పుల్లారావు, ఎంపీలు మాగంటి బాబు, గోకరాజు గంగరాజు, తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే బడేటి బుజ్జి తదితరులు

సోనోవిజన్ నూతన షోరూం ప్రారంభం

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఏలూరు అమీనాపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన సోనోవిజన్ రెండో షోరూంను మంగళవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీలు మాగంటి బాబు, గోకరాజు గంగరాజు, తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్యే బడేటిబుజ్జిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ సోనోవిజన్ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా 34 షోరూంలను నిర్వహిస్తూ వినియోగదారులకు నాణ్యమైన, నమ్మకమైన సేవలను అందిస్తుందన్నారు. ఏలూరు, నరసాపురం ఎంపీలు మాగంటి బాబు, గోకరాజు గంగరాజు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జిలు మాట్లాడుతూ వినియోగదారులకు నిబద్ధతతో సేవలు అందిస్తున్న సోనోవిజన్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకుడు భాస్కర్ మూర్తి, తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు మాగంటి రాంజీ, డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు, కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు, ఏలూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ కురెళ్ల రాంప్రసాద్, న్యాయవాది బి.వి.కృష్ణారెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు. అనంతరం కొనుగోలుదారులకు సంబంధించిన లక్కీడ్రాను మంత్రి తీశారు. దీనిలో మొదటి బహుమతిగా మారుతీ ఆల్టో కారును వి.నాగబాబు (పెదపాడు మండలం బూరాయిగూడెం), రెండో బహుమతిగా ఎల్‌ఈడీ టీవీని కె.పి.మోహన్ (ఏలూరు మండలం శనివారపుపేట), మూడో బహుమతిగా రిఫ్రిజేటర్‌ను ఎ.ప్రమోద్ (ఏలూరు విద్యానగర్), నాలుగో బహుమతిగా వాషింగ్ మెషిన్‌ను బి. డేవిడ్‌రాజు (దెందులూరు మండలం, పోతునూరు)లు గెలుచుకున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

ఏటిగట్టుకు తూట్లు

- గోదావరి చెంతన ఆక్వా చెరువుల తవ్వకాలు
- ఆంధ్రా-యానాం సరిహద్దులో ఉల్లం'ఘనులు'



తూర్పుపేట ఏటిగట్టు సరిహద్దు ప్రాంతంలో పొక్లెయిన్‌తో ఆక్వా చెరువులు తవ్వుతున్న దృశ్యం

తాళ్లరేవు, న్యూస్‌టుడే: ప్రశాంతంగా ఉండే గోదావరి నది వరదల సమయంలో ఉగ్రరూపం దాల్చుతుంది. ఆ ఉద్ధృతిని తట్టుకొనేలా నిర్మించిన ఏటిగట్లకు కొందరు నిలువునా తూట్లు పొడుస్తున్నారు. స్వార్థపరుల చర్యల కారణంగా గట్లు బలహీనపడి గండ్లు పడితే ఇటు గ్రామాలు అటు పంట పొలాలు ముంపు బారినపడే ప్రమాదం పొంచి ఉంది. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేస్తున్నా అధికారులు ప్రేక్షకపాత్రకు పరిమితం అవ్వడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రూ. కోట్లాది నిధులు వెచ్చించి నిర్మించిన ఏటిగట్టుకు నిలువునా తూట్లు పడుతున్నాయి. డ్రెయిన్ల భూములను ఆక్రమించుకోవడం ఒక ఎత్తయితే.. వాటిలో అనుమతులు లేకుండా ఆక్వా చెరువులు తవ్వుతుండటం మరో కోణం. తాళ్లరేవు మండలం నీలపల్లి సరిహద్దు నుంచి పోలేకుర్రు వరకు నిర్మించిన ఏటిగట్టుకు రక్షణ లేకుండా పోయింది. ఇది యానాం సరిహద్దు ప్రాంతంలో ఉంది. సుమారుగా రెండు కిలోమీటర్లు మేర ఉన్న కోరంగి అత్రేయ పాయ చెంతనే ఉన్న డ్రెయిన్స్ భూముల్లో అక్రమంగా ఆక్వా చెరువులను తవ్వుతున్నారు. గోదావరికి వంద అడుగులు, ఏటిగట్టుకు 200 అడుగుల దూరంలో ఆక్వా చెరువులను తవ్వుతున్నారు. ఈ కారణంగా గట్టు బలహీనమవుతుందని, వరదలు వచ్చినప్పుడు గండ్లు పడి అపారనష్టం జరుగుతుందని సమీప గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా... డ్రెయిన్స్ భూములను, ఏటిగట్టును పరిరక్షించాల్సిన ఆంధ్రా, యానాం అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

యథేచ్ఛగా ఆక్రమణలు...

నీలపల్లి నుంచి పోలేకుర్రు వరకు ఉన్న ఏటిగట్టుకు రక్షణగా గోదావరి చెంతన ఉన్న భూములపై కన్నేసిన ఆక్రమణదారులు పోటీపడి మరీ కబ్జాలు చేస్తున్నారు. రెండు కిలోమీటర్ల మేర గోదావరి చెంతన ఉన్న ఈ భూముల్లో కొంతమేర ఇటుక బట్టీలు నిర్వహిస్తుంటే.. మరికొందరు ఆక్వా చెరువులను తవ్వుకొని ఆక్రమించుకుంటున్నారు. పోలేకుర్రు పంచాయతీ పరిధిలోని తూర్పుపేట సమీపంలో ఉన్న ఏటిగట్టును అనుకుని చెరువులు తవ్వకంతో ఏటిగట్టు బలహీనపడింది. పోలేకుర్రు 216 జాతీయ రహదారిని అనుకుని అత్రేయ గోదావరి, ఏటిగట్టు మధ్యలో ఏకంగా పొక్లెయిన్లతో తవ్వకాలు చేస్తున్నారు. వీరి కారణంగా ప్రమాదం పొంచి ఉంది. తూర్పుపేట నుంచి నీలపల్లి వెళ్లే ఏటిగట్టును పక్కన సైతం ఆక్రమణలు జోరుగా ఉన్నాయి. ప్రభుత్వ భూముల్లో ఎంచక్కా ఆక్వా చెరువులను తవ్వుతున్నారు. అత్రేయ గోదావరికి వరద వచ్చిన సమయంలో ఆటు, పోట్లను తట్టుకునేందుకు కొంత మేర భూములను మినహాయించగా.. వాటిని కొందరు ఆక్రమించుకుంటున్నారని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అత్రేయ గోదావరి చెంతన ఏటిగట్టును ఆక్రమించుకుని సుమారు పదెకరాల్లో చెరువులు తవ్వుతున్నా రెవెన్యూ అధికారులు పట్టనట్టే వ్యవహరిస్తున్నారు. నీలపల్లి వంతెన నుంచి పోలేకుర్రు వరకు ఉన్న డ్రెయిన్స్ భూములు యానాంకు చెందినవా, ఆంధ్రా ప్రాంతానికి చెందినవా అనేది నిర్ధారణ కాలేదని, సదరు భూములకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించాల్సి ఉందని అధికారులు సెలవిస్తున్నారు.



కోరంగి గోదావరిని ఆనుకొని తవ్విన చెరువులు

ఏదో ఒకటి తేల్చండి: ముద్రగడ

కిర్లంపూడి: ఒక సున్నితమైన అంశంపై హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అంతే సున్నితంగా సమస్యను పరిష్కరించాల్సింది పోయి సమస్యను ఉద్దేశ పూర్వకంగా జఠిలం చేస్తూ రెచ్చగొట్టేలా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తున్నారని మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం విమర్శించారు. మంగళవారం కిర్లంపూడిలో తన నివాసం నుంచి పెద్దజాతీయ జెండా చేతబూని ఐకాస, కాపుసంఘాల నాయకులతో కలసి పాదయాత్రకు బయలుదేరారు. వీరిని గేటువద్ద పోలీసు అధికారులు అడ్డగించారు. వారితో చాలాసేపు ముద్రగడ వాగ్వాదానికి దిగారు. అనంతరం గేటువద్ద కొంతసేపు మౌన నిరసన వ్యక్తం చేశారు. వందేమాతరం నినాదంతో హోరెత్తించారు. అనంతరం ముద్రగడ వివిధ జిల్లాల నుంచి తరలి వచ్చిన కాపు ఐకాస నాయకులు, కాపుసంఘాల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు ప్రభుత్వాధినేతల సంకుచిత స్వభావం కారణంగా భారతావనికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 1966లో రిజర్వేషన్లు కోల్పోయిన వారు ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క కాపులు మాత్రమేనన్నారు. ప్రస్తుతం రిజర్వేషన్లు అనుభవిస్తున్న కులాలవారికి ఏవిధమైన అన్యాయం జరగకుండా రిజర్వేషన్ల శాతాన్ని పెంచి దానిలో కాపులకు కోటా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇదంతా అనుకున్న సమయానికి జరగాలంటే కాపులందరూ రోడ్డు ఎక్కి ఆందోళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐకాస రాష్ట్రకోకన్వీనర్లు ఆకుల రామకృష్ణ, వాసిరెడ్డి ఏసుదాసు, విశాఖజిల్లా కన్వీనర్ తోట రాజీవ్, న్యాయవాద ఐకాస రాష్ట్రనాయకుడు ఆరేటి ప్రకాష్, గుండా వెంకటరమణ, గౌతు స్వామి తదితరులు పాల్గొన్నారు.



కిర్లంపూడిలో జాతీయ పతాకం చేతపట్టి ఐకాస, కాపుసంఘాలు, మహిళలతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం



మలికిపురం కూడలిలో జాతీయ పతాకాన్ని ఊరేగిస్తున్న విద్యార్థులు

200 మీటర్ల జాతీయ పతాకంతో ప్రదర్శన

మలికిపురం: స్థానిక ఎమ్వీఎన్, జేఎస్ అండ్ ఆర్వీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు స్థానిక గాంధీ బొమ్మల కూడలి వరకు 200 మీటర్ల జాతీయ పతాకంతో ప్రదర్శన నిర్వహించారు. దీనిని కరస్పాండెంటు ఎం.వి.సత్యనారాయణమూర్తి ప్రారంభించగా ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.ఆనంద్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కేశనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకంలోని అశోక చక్రం ఆకారంలో విద్యార్థులు కూర్చొని ఆకట్టుకున్నారు.

ప్రభుత్వ ఆర్ట్స కళాశాలలో మరిన్ని వసతులు

రాజమహేంద్రవరం నగరం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో మరిన్ని వసతులు కల్పించడంతోపాటు విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని రాష్ట్ర కళాశాల విద్య ప్రత్యేక కమిషనర్ జి.ఎస్.పాండాదాస్ అన్నారు. ఇక్కడి ఆర్ట్స్ కళాశాలలో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇప్పటికే ఈ కళాశాలలో విద్యార్థులకు అధునాతన సాంకేతిక ఉపకరణాల ద్వారా విద్యను అందిస్తున్నామన్నారు. త్వరలో వైఫై సౌకర్యాన్ని విద్యార్థులకు అందించడంతోపాటు వారి ఉన్నతిని ఎప్పటికప్పుడు తెలియజేస్తామన్నారు. అనంతరం కళాశాలలో త్వరలో జరగనున్న సైన్స్ సెమినార్ కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో కళాశాల విద్య ప్రాంతీయ సంచాలకులు ప్రమీలారాణి, ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.డేవిడ్‌కుమార్‌స్వామి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ విద్యార్థులు కవాతు నిర్వహించగా, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.



ప్రసంగిస్తున్న రాష్ట్ర కళాశాలల విద్య ప్రత్యేక కమిషనర్ జి.ఎస్.పాండాదాస్

అంబరాన్నంటిన స్వాతంత్ర్య సంబరాలు



పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి కళా వెంకటరావు



వేడుకల్లో పోలీసు సిబ్బంది కవాతు



సాంస్కృతిక ప్రదర్శనతో అలరించిన ఆదిత్య ఆంగ్ల మాధ్యమం పాఠశాల విద్యార్థులు



ప్రథమ స్థానంలో నిలిచిన పౌరసరఫరాల శాఖ శకటం

కాకినాడ కలెక్టరేట్, సర్పవరం జంక్షన్, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణ మండలం, మూడో ఏపీఎస్పీ పటాలం మైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి భారత స్వాతంత్ర్య వేడుకలు అత్యంత వేడుకగా సాగాయి. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, త్రివిధ దళాల కవాతు, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ఆకర్షణీయంగా రూపొందించిన శకటాల సొగబులతో వేడుకలు అంబరాన్ని తాకాయి. మూడు రంగుల జెండా రెపరెపలాడింది. ఏటా జిల్లాస్థాయి స్వాతంత్ర్య వేడుకలు కాకినాడ పోలీసు పెరేడ్ మైదానంలో నిర్వహించేవారు. ఈసారి కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల కోడ్ కారణంగా ఏపీఎస్పీకి వేదికను మార్పు చేశారు. జాతీయ జెండాను ఎగురవేసి, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మంత్రి కళా వెంకటరావు విద్యార్థుల ప్రదర్శన, శకటాల ప్రదర్శనను ఆద్యంతం తిలకించారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఎస్పీ విశాల్‌గున్ని, సంయుక్త కలెక్టర్ మల్లికార్జున, ఏపీఎస్పీ కమాండెంట్ కోటేశ్వరరావులు వీటిని ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు. 2016-17 విద్యాసంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మంత్రి కళా వెంకటరావు ట్యాబ్‌లు అందజేశారు. ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్స్‌ను మంత్రి పరిశీలించారు.



కాపు కార్పొరేషన్ రుణాలు అందజేస్తున్న మంత్రి



ద్వితీయ బహుమతి పొందిన వ్యవసాయ శాఖ శకటం



స్వాతంత్ర్య సమరయోధుడు చోడిపల్లి హనుమంతరావును సత్కరిస్తున్న మంత్రి కళా వెంకటరావు, కలెక్టర్ కార్తికేయ మిశ్రా



తృతీయ బహుమతి పొందిన అటవీశాఖ శకటం



వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కపిలేశ్వరపురానికి చెందిన సర్వేశ్వరరావు దంపతులు



స్వాతంత్ర్య సంగ్రామ రూపక ప్రదర్శనలో సెయింట్ ఆన్స్ ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులు







తిరుపతిలో ముఖ్యమంత్రి నుంచి పోలీసు మెడల్స్ అందుకుంటున్న ముద్రగడ నాగేంద్రరావు (అడిషనల్ కమాండెంట్, 3వ బెటాలియన్, ఏపీఎస్పీ, కాకినాడ), మోటూరి సరోజ, (మహిళా ఎస్సై, రాజమహేంద్రవరం అర్బన్), ఉత్తమ పాఠశాల విభాగంలో అవార్డు అందుకుంటున్న చల్లపల్లి జడ్పీ హైస్కూలు ఉపాధ్యాయుడు (ద్వితీయస్థానం)

286 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

కాకినాడ కలెక్టరేట్: భారత స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని 64 రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు చెందిన 286 మంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి ఉత్తమ సేవలకు గాను ప్రశంసా పత్రాలు అందజేశారు. రాష్ట్ర విద్యుత్తు మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. రెవెన్యూ శాఖకు సంబంధించి అమలాపురం ఆర్డీవో జి.గణేశ్‌కుమార్, పెద్దాపురం ఆర్డీవో వి.విశ్వేశ్వరరావుతో పాటు పలువురు తహసీల్దారు, ఉప తహసీల్దార్లు, సిబ్బందికి మొత్తం 43 మందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. పోలీసు శాఖలో ఏఎస్పీ, డీఎస్పీ నుంచి కిందస్థాయి సిబ్బంది వరకూ మొత్తం 59 మంది ప్రశంసా పత్రాలు అందజేశారు. పురపాలక శాఖలో 13, వైద్య ఆరోగ్యశాఖ, ఐటీడీఏ, విద్యాశాఖ 9 మంది చొప్పున వీటిని పొందిన వారిలో ఉన్నారు. మిగతా శాఖల్లో 6 నుంచి 1 వరకూ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. శకటాల్లో మొదటి బహుమతిని జిల్లా పౌరసరఫరాల సంస్థ డీఎం కృష్ణారావు, రెండో బహుమతిని వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు కేఎస్‌వీ ప్రసాద్, మూడో బహుమతిని జిల్లా అటవీ అధికారిణి నందని సలారియాలు మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు.